1-2/2015 జనవరి-ఫిబ్రవరి -2015-1

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : శ్రీ జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-20 |
| 3. పిడుగురాళ్ళ యోగాస్కూల్ వారి కుంభకోణయాత్ర | 21-31 |
| 4. మా గురుదేవులు-మాస్టర్ జె.కె.యం. | 32-39 |
| 5. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 40-50 |
| 6. శ్రీక్డొఆచార్యులు | 51-52 |
| 7.శ్రద్ధాంజలి | 53-54 |
| 8. ప్రత్యేక సాధన దినములు | 56 |


## భ్రుక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

2015వ సం॥నకు సభ్యత్వ చందా - రూ.150/-

జీవిత సభ్యత్వ చందా - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు చందాను పంపగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

SBH A/C No:62203042790, J.Narayana Murthy

IFSC code No: SBHY0020815

**లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది. లేనిచో ఎవరు జమచేసినది గమనించుట కష్టము.**

**ఎడిటర్**
**జె.నారాయణమూర్తి**

అడ్రస్ :
J. Narayana Murthy, Cell: 98495 22671,
12-118, Janapadu Road, Piduguralla - 522 413,
Guntur Dist., A.P.

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ చందాను పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. మీ అడ్రస్ వద్ద 2015 అని లేనట్లయితే మీరు రెన్యవల్ చేయనట్లే. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ చందాను పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

ప్రచురణ : పిడుగురాళ్ళ యోగా స్కూల్,
12-118, పిడుగురాళ్ళ-522413
గుంటూర్ జిల్లా
ఆంధ్రప్రదేశ్
ప్రింటర్ అండ్ పబ్లిషర్ : జానపాటి నారాయణమూర్తి, M.sc.
సెల్ నెం: 91 98 495 22671
12-118, పిడుగురాళ్ళ-522413
ప్రచురణ స్థలం : పిరమిడ్ ప్రింటర్స్ & బైండర్స్,15-229/2 - పిడుగురాళ్ళ

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# లగ్న ఎడ్జస్ట్‌మెంట్స్
## (రాశి కోర్స్)
### రాశి చక్రము - ఆధ్యాత్మికత

మాస్టరుగారి లిటరేచర్‌లో "రాశి చక్రము" దానిలోని 12 రాశులు ఆ 12 రాశుల ప్రక్షాళన కొరకు నామములు ఇచ్చినారు. ఆ రాశి చక్ర నామముల లోని విషయములను గ్రహించుట కొరకు ముందుగా రాశి చక్రము అంటే ఏమిటి? దానికి మానవునకు గల సంబంధముఏమిటి? ఈ విషయములో జ్యోతిశ్శాస్త్రము ఏమి చెప్పుచున్నది? అనే విషయములను మనము అర్ధము చేసుకొని వాటి కంటే ప్రత్యేకముగా మనయోగము ఏమి చెప్పుచున్నది అనే విషయములను గ్రహించవలసి ఉన్నది.

సృష్టి కి మూలము పరబ్రహ్మము. అది ఒక సంపూర్ణము. అది సత్యము. అదిమార్పునకు అవకాశము లేని ద్రవ్యరాశితో నిండైనదిగా ఉన్నది. దానిని ఒక గోళముగా సూచించవచ్చును. ఆ గోళము ఎప్పుడూ వ్యాప్తి చెందుతూ హద్దులు లేనిదిగా పెరుగుతూ ఉంటుంది. అటువంటి ఆవరణలో ఒక హద్దులుగల గుండ్రని ఆవరణ సృష్టికి ఆరంభము. ఈ ఆవరణ కూడా దానిని ఆవరించి ఉన్న ఆవరణ మాదిరిగనే అవేలక్షణములతో ఉంటుంది. దీనియందు అనేక బిందువులు రూప స్థితులను పొందుటకొరకు చలనమును పొందు చున్నవి. వీటి చలనము వృత్త పరిధిలో ఉంటుంది. వృత్తమనునది గోళములోని ఒక కక్ష్యమాత్రమే. ఈ చలనము వలన ఆకారము, దేశము కాలము ఏర్పడినవి. ఆకాశము (దేశము) కాలము అను



రూపములో ఉన్న ఈ జగత్తు నందు ఆ బిందువుల కదలికయే సూర్యుల పుట్టుక. అట్టి అనేక సూర్యుల (బిందువుల) కదలికలతో కూడిన కక్ష్యల సమాహారమే సృష్టి. వీటి ఒక్కొక్క సృష్టి కేంద్రములు ఆవరణ వృత్తము యొక్క కేంద్రములే . ఈ సృష్టి లో అనేక కక్ష్యలతో కూడిన సూర్యకుటుంబములు ఉన్నవి. సూర్యుని పుట్టుక ఒక బిందువుతో సూచితమగుచున్నది. ఇట్టి సూర్యుల కదలికలన్నింటిని స్పేస్ తనయందు నిగూఢముగ భద్రపరచినది. ఈ స్పేస్‌లో అనేక ప్లేన్‌లలో అనేక సృష్టి రహస్య గ్రంధులున్నవి. ఇలాంటి ప్లేన్‌లన్నీ ఒక్కొక్క వృత్తముగా ఒక్కొక్క కదలికగా విశ్వమునందు ఉన్నవి. ఒక వృత్తము అనేక రేఖాగణిత ధర్మములను కలిగి ఉన్నది.

వ్యక్తము కాని ఆ బిందుమాత్ర గ్రంధులు కాల క్రమములో ప్రతి బిందువు చోటునుండి ఒక సౌర కుటుంబముగ విచ్చుకొనును. అది మరల ఒక నిర్దిష్ట కాల ప్రమాణముతో ముడుచుకొనును. ఇట్టి బిందువు తన ఆకాశ గమన చైతన్య కక్ష్యకు కేంద్రమగును. ఆ కేంద్ర ఆధారముగ స్పేస్ కాలము ఏర్పడి ఒక రూపము రూపుదిద్దుకొనును. ఇది ఒక "పరిమిత ప్రజ్ఞ" అయి విశ్వకేంద్ర ప్రణాళిక ప్రకారము పరిణతిని పొందుచూ ఉన్న స్థితిగా మనము గ్రహించాలి. ఈ విధముగ అనేక సూర్య బిందువులు తాము పరిణతిని పొందుచూ ఈ విశ్వములో ఉన్న జీవరాశిని పరిణతిని పొందునట్లు చేయుచున్నవి. ఈ సూర్యబిందువులే అనేక నక్షత్రములుగా మనము ఆకాశమున చూచుచున్నాము.

ఒక సూర్య బిందువు అధారముగా గ్రహములు, ఉప గ్రహములు ఉన్నవి. వీటిలో జీవరాశులు ఉన్నవి. ప్రతి వాటికి ఒక చైతన్య ఆవరణ, ఒక విస్తరణ, మరల కుంచించుకొనుట, ఈ విస్తరణా కుంచించుకొనుటల మధ్య ఒక కాల ప్రమాణము ఉన్నది. ఈ బిందు మాత్ర స్థితి విశ్వములో విస్తరించుకొనుచూ ఉన్న సాగతీత(**prolong**)లో భాగముగ ఒక హద్దులతో కూడిన ఆవరణను అది పొందును. ఒక

బెలూన్ లోనికి గాలిని ఊదగా ఊదగా అది లోపలి గాలి వత్తిడిని, బాహ్య ఆవరణ వత్తిడిని భరించి ఒక బిగుమాన స్థితితిలో బిగియబడి ఉండును. ఆ ఆవరణ ఒక గుండ్రని ఆవరణగా గాని లేక అండాకార ఆవరణగా గాని ఉండును. ఈ అండాకార ఆవరణలో ఉత్తర దక్షిణ ధృవములు సాగతీతగా ఉండును. ఈ వెలుగు చలన ఆశ్రయమును లేక మార్గమును క్రాంతి అంటారు. ఇలాంటి క్రాంతి ఆశ్రయు సామూహిక స్థితిని పొంది పరిణమించుదానిని మనము “విశ్వము” అని అనుచున్నాము. దీని కేంద్రమునే విశ్వాధిపతి అని అంటాము. ఆవరణలోని అస్థిత్వములు కేంద్ర అధీనములో, ఆధిపత్యములో ఉ ండును.

ఒక కక్ష్యకు చెందిన వృత్తము క్రియాత్మకముగా పరిణమించును. ఈ విధముగ పరిణమించుటకు ఆవృత్తము మొత్తము దాని మూలము అయిన కేంద్రము చుట్టూ తిరుగుచూ దాని అధీనములో ఉండును.

అట్టి వృత్త పరిధిలోని ఒక బిందువును దాని కేంద్రముగుండా పరిధిలోని ఇంకొక బిందువుకు కలుపగా ఒక వ్యాసరేఖ(డయామీటర్) ఏర్పడును. ఆ వ్యాస రేఖ కూడా ఆ వృత్తముతో పాటు తిరుగును. ఆ వ్యాసము పరిభ్రమించుట వలన ఒక గోళాకృతి ఏర్పడినది. ఆగోళమునకు ఇరుసు ఏర్పడినది. ఇరుసు ఒక వ్యాసము. వృత్తముతో పాటు తిరుగు నది ఒక వ్యాసము.

ఒక విశ్వ ఆవరణ - విశ్వ ఆవరణ కేంద్రము. ఆ విశ్వ ఆవరణలో ఒక బిందువు - ఆ బిందువు భ్రమణ చలనము. దాని వ్యాస చలనము. వ్యాస చలనము వలన ఇరుసు ఏర్పాటు. ఆ ఇరుసు విశ్వ కేంద్రము నుండి పొడిగించబడిన వ్యాసార్థము లో ఒక అంతర్భాగముగా ఉండును. ఆ విశ్వ కేంద్రము తన వ్యాసార్థము ద్వారా, ఆవ్యాసార్థమునకు గల బిగుమానము(టెన్షన్) ద్వారా బిందుచలన ఆవరణ లేక సూర్యావరణపై అధికారిక, స్వాధీన అదుపు కలిగి ఉంటుంది. ఈ అదవు సూర్యావరణను క్రమబద్ధీకరిస్తుంది.



ఇదే విధముగ సూర్యకుటుంబములోని అనేక అస్థిత్వముల (గ్రహముల) చలనములను సూర్యుని ఆవరణ క్రమబద్ధీకరిస్తుంది. గ్రహములు తమ ఉపగ్రహములను క్రమబద్ధీకరిస్తవి. ఈ విశ్వములోని ప్రతి ఆవరణ వ్యాసార్థము విశ్వావరణ వ్యాసార్థముతో అనుసంధానమై విశ్వావరణ ఏర్పాటు ఏకతత్వముతో పనిచేయునవిగా ఉంటవి. ఈ ప్రేరణ డైరెక్ట్‌గనో లేక అనుప్రేరణగనో ఉండును. తమ ఒక ఆవరణ చైతన్యముల క్రమ బద్ధీకరణ ప్రణాళిక దాని ఆధార మూలముచే రచింపబడుతుంది. ఈ రచింపబడు క్రియా విధానమునే మనము మొమోరాండమ్ అంటాము. ఈ మొమోరాండమ్‌ను పరిధిలో తిరుగు చైతన్య స్థితి అనునరిస్తుంది. మనము విశ్వములో పొందు మెమొరాండమ్ విశ్వమెమొరాండమ్‌లొ భాగమే.

విశ్వ ప్రణాళికను సూర్యావరణ అనుసరిస్తుంది. సూర్యావరణ ప్రణాళికను గ్రహములు అనుసరించును. అవిధముగ విశ్వములోని జీవరాశులు విశ్వ ప్రణాళికకు బద్ధులై ఉండును. ఈ విధమైన నిబద్ధత కలిగి జీవులు విశ్వములో పరిణతిని పొందుచున్నవి.

మరల మనము వృత్తము విషయమునకు వచ్చిన -

ఒక వృత్తములో వ్యాసము భ్రమణము(చక్రగతి) వలన యాక్సిస్ (ఇరుసు) అనే ఇంకొక వ్యాసము ఏర్పడుట జరిగి వృత్తము నాలుగు భాగములు అయినది. విశ్వ ఆవరణకు ఈ నాలుగు భాగములు గల ఆవరణ ఏర్పడి అది చతుర్భుజి అయినది. దీనినే విష్ణువు అంటారు. దీనినే విరాట్‌పురుషుడు అంటారు. అదే విధముగ ఈ విష్ణు తత్వము ప్రతి బిందు విస్తరణలో ఉండును. ఈ విష్ణు తత్వము సూర్యునిలో, అన్ని నక్షత్రములలో, సూర్యకుటుంబములో, చివరగా ప్రతిజీవ ఆవిర్భావములో ఉండును. ప్రతి తార అవతరణలో ఈ దశ ఉండును. తార, అవతార అగుటకు ప్రధమ దశ ఇది. ప్రతి జీవికి కూడా ఒక తార స్థాయి ఉండి అది అవతరించును. ఈ అవతార స్థితి బిందు స్థితిలో నిబిడీకృతమై ఉంటుంది.

కాల చక్రమునకు కూడా ఈ నాలుగు స్థితులు అవతరించును. ఆ నాలుగు స్థితులనే మనము ఒక రోజు కాలములో, పగలు,రాత్రి కాలములలో ఒక గంట కాలములో, ఒక నిముష కాలములో చూడ వచ్చును. ఒక రోజులో సూర్యోదయ, మధ్యాహ్న, సూర్యాస్తమయ, నిశీధ కాలములుగా చూడ వచ్చును. గడియారములో ఒక గంటను నాలుగు భాగములుగా చూడవచ్చును. అదేవిధముగ నిముష కాలము. సౌర మానములో మనకు దృశ్యమానమగు చంద్రకళలను కూడను నాలుగు భాగములగా చేయవచ్చును. 1. అమావాస్య 2. శుద్ధ అష్టమి చంద్రుడు 3. పూర్ణిమ చంద్రుడు 4. కృష్ణ పక్ష అష్టమి చంద్రుడు.

ఒక బిందువు తన చలన వేగములోని వైవిధ్యములను వ్యక్త పరచుచూ తన మార్గములోని నాలుగు స్థితులను తెలియచేయును.

ఒక బిందువు చలనము - ఆచలనము సాగతీత (ప్రొలాంగ్) - ఆ చలనమునకు మొదలు సైలెన్స్ - సైలెన్స్ సౌండ్‌గా నాదముగా సాగుట - అది ఆగుట (డామ్), మరల లోనికి సాగతీత - (ఆ-ఊ-మ) వలన శబ్దముగా మారుట. ఆ మొదటి శబ్దమునే మనము "ఓమ్" అంటాము - ఆ "ఓమ్"నే మనము ఒక గుండ్రని ఆవరణగా గుర్తించ వచ్చును.

ఒక గుండ్రని ఆవరణలో అనేక శబ్దమూల ఫోర్స్ కేంద్రములు ఉన్నవి. ఆ ఫోర్సులను తన భ్రమణముతో మొదటిగా నాలుగు భాగములుచేసి ఒక విరాట్ ఆవరణ అయినది. ఆ ఆవరణ కేంద్రము కదలిక వలన ఒకే గుట్టగా గల ఆ రాశిగా ఉన్న ఫోర్సులను నాలుగు భాగములుగ విభజించి నాలుగు రాశులుగా చేసినది.

విశ్వావరణ మొత్తము అనేక బిందు ప్రమాణ చైతన్య తత్వములుగలవిగా ఉన్నది. అది మొత్తము ఒక రాశి. ప్రతి బిందు కదలికకు తనదైన ఒక రాశి కలదు. ఆ రాశి ఒక విరాట్ అగుట(నాలుగు భుజములు కలది అగుట) జరుగును. ప్రతి ప్రత్యేక రాశి తన కదలికతో విశ్వ కేంద్ర కదలిక వైపునకు లాగబడుట జరుగును. ఈ విధముగ



లాగబడుటలోని పరిణామ దశలను మనము పిరియడ్స్ అంటాము. ప్రతి పిరియడ్‌లో అది తను ఉన్న స్థితిని మార్చుకొనును. ఈ మార్పులలో తనతో ఈ విశ్వములో ఉన్న మిగిలిన అస్థిత్వముల ఆకర్షణల ప్రభావము వలన తన గతి మారుచుండును.

ఒకే రాశి చక్రమును **2-4-6-8-10-12-24** . . . . . . . లుగా విభజించిన ఒక క్రమము వచ్చును.

అట్లుగాక **1-10-100-1000-10000** . . . . . విభజించిన ఒక క్రమము వచ్చును.

**3-6-9-27** ఇది మరియొక విభజన. ఐదు సమభాగములయిన విభజన అరుదైనది. దానిని వంక్తి అని వ్యవహరించిరి. ఇది పితృదేవతాలోకమునకు సంబంధించినది. ఇట్లే ఏడు సమభాగములైన రాశి చక్రము కలదు. దీనిని కుమార చక్రమందురు.

(కృత్తికా నక్షత్ర రాశిని 7భాగములుగా విభజించిన (కుమార చక్రము వేసి) ఆ 7రాశులలోని ముఖ్యతారలు 7 గా గుర్తించ వచ్చును. ఈ 7 తారలు సప్త మాతృకలుగా వ్యవహరించుచున్నవి. అనగా ఇవి 7 పాయలుగా ఒకే స్థానమునుండి ప్రవహించు 7 ధారా కేంద్రములు. ఈ ఏడు పాయలనుండి ప్రాణశక్తిని గ్రోలిన కుమారత్వమును పొందవచ్చును అని కుమారస్వామి పుట్టుక కథలో కలదు. కృత్తికా నక్షత్రములోని 7 తారల స్తన్యమును ఒకేసారి గ్రోలి వారి చేతి చలువచే పెరిగి పెద్దవాడయినట్లుగా కుమార స్వామి గాథలో కలదు. కృత్తికా నక్షత్రమును 7 రాశులుగా విభజించిన ప్రతి రాశిలోని ముఖ్య నక్షత్రము విషవద్బిందువును దాటు స్థితి లో అనగా ఆనక్షత్రములు పగలు రాత్రులు సమముగ నున్న సమయములో వాటినుండి స్రవించు ప్రాణ ధారలను గ్రోలిన కుమారత్వము అనగా కల్మషరహితము అగు ప్యూర్ ఫారమ్ ఏర్పడునని చెప్పడినది.

మాతృక అనగా నది మొదలు నుండి ప్రవహించు ధార - స్వచ్ఛమైన ధార - ఒడ్డులతో మలినపడని ధార

ఒక మూలము నుండి స్రవించు సూక్ష్మాతి సూక్ష్మ బిందు మాత్ర స్తితిని మాతృక అనవచ్చును. ఈ మాతృకల సమూహామే ధారయగును.

స్థూలముగ కనబడు ఉప్పు యొక్క సూక్ష్మ అణు స్థితిని మాతృక అనవచ్చును. ఆకాశ ఆవరణలో ఆకాశ మాతృక, అగ్ని ఆవరణలో అగ్ని మాతృక, వాయు ఆవరణలో వాయు మాతృక, ఈ విధముగ మాతృకలను అర్థము చేసుకొనవచ్చును.

సృష్టి ఆరంభము కృత్తిక నక్షత్రలో మొదలయినది. సృష్టి ఆరంభమునకు ముందే ఒక ఇండివిడ్యువల్ తన నుండి స్రవించు ధార చిక్కబడి రంగులుగా మారినది. అందులో వయొలెట్ మొదటిది. క్రమముగా 7 రంగులు **vibgyor** అయినది. ఆ ఏడు ధారలు కృత్తిక నక్షత్రములోని ఏడు తారలగుండా స్రవించుచున్నది. ఏరంగు లేకుండా "బ్లాక్" లేక డార్క్‌గా ఉన్న ఆవరణ స్వచ్ఛమైనది.

ఒక మూల అస్థిత్వము నుండి ప్రాణధార - ఇండివిడ్యువల్ అస్థిత్వము స్రవించు ధార 7కలర్స్‌గా విభజింపబడి 7 పాయలు అయి కృత్తికా నక్షత్ర రాశిలోని 7 తారలనుండి ప్రవహించుచున్నది. అట్టి 7 ప్రవాహములను ఏక కాలములో గ్రోలుట అనే ప్రక్రియ వలన తన మూల తత్వమును సంపూర్ణ స్తితిలో గ్రహించుట అనే స్థితి వచ్చుచున్నది. అది గ్రహ సముదాయము నుండి వచ్చు ప్రాణ ధారకంటే శక్తి వంతమై తనకు పుష్టిదాయకమగును. అట్టి ప్రాణశక్తిని గ్రహించుట వలన కుమారత్వము లేక పరిశుద్ధత్వము తన ఆవరణకు కలుగును అని తెలియుచున్నది. మనయోగములో న్యూడైరెక్ట్ లైన్ ద్వారా 7పాయలు కాకముందు ఉన్న స్వచ్ఛమూన, ఇంకనూ చిక్కబడని స్వంత ప్రాణమును పొందుచున్నాము. అందులో ఫాల్స్ టెన్ అనేది కుమారస్వామికి కుమారత్వమును ఇచ్చిన 7మాతృకలకంటే లోతైన మాతృక గా మనము గమనించాలి. కూల్డెన్ వేకింగ్ . . . ద్వారా పొందు ప్రాణశక్తి కుమారత్వమును ఇచ్చి స్వయం సామర్ధ్యమును



ఇచ్చును.)

మన భూమిని చుట్టిఉన్న 360 భాగములు మానవుని భౌతిక శరీరముతో అనుగుణ్యము కలిగి ఉన్నవని, భూమి చుట్టూ ఉన్న కాస్మోస్ ఏదయితే ఉన్నదో అదే మానవునిలో ప్రతిబింబించునని గుర్తించవయును. మానవునిలోను అటు కాస్మోస్ లోను షట్చక్ర లెవెల్స్ లోని 360 భాగములుగాగల రాశులకు నిత్యసంబంధము కలదు. అనగా ఆ ఆరు స్థాయిలలో 12 భాగములు చేయబడిన రాశి చక్రములు కలవు. ఇవి ఆయా స్థాయిలలో రూప స్థితులను కలిగించును.

| Pisces | aries | Tarus | Gemini |
|---|---|---|---|
| మీనం - Warder<br>గురు<br>పూర్వాభాద్ర-4, ఉత్తరాభాద్ర-1,2,3,4 రేవతి-1,2,3,4 | మేషం-Beater<br>కుజ<br>భరణి -1,2,3,4,<br>భరణి-1,2,3,4,<br>కృత్తిక-1 | వృషభం-waiter<br>శుక్ర<br>కృత్తిక-2,3,4,<br>రోహిణి-1,2,3,4<br>మృగశిర-1,2 | మిధునం -Tutor<br>బుధ<br>మృగశిర-3,4,<br>ఆరుద్ర-1,2,3,4,<br>పునర్వసు-1,2,3 |
| కుంభం -Brikser<br>శని<br>ధనిష్టా-3,4,<br>శతభిషం-1,2,3,4,<br>పూర్వాభాద్రా1,2,3 | Aquaris<br>రాశి చక్రము | Cancer | కర్కాటకం-Vender<br>చంద్రుడు<br>పునర్వసు-4,<br>పుష్యమి-1,2,3,4,<br>ఆశ్లేష-1,2,3,4 |
| మకరం -Haller<br>శని<br>ఉత్తరాషాఢ-2,3,4,<br>శ్రవణం-1,2,3,4,<br>ధనిష్టా-1,2 | capricorn | Leo | సింహం-caller<br>సూర్యుడు<br>మఖ-1,2,3,4,<br>పుబ్బ-1,2,3,4, ఉత్తర-1 |
| ధనస్సు - Husber<br>గురు<br>మూల-1,2,3,4,<br>పూర్వాషాఢ-1,2,3,4,<br>ఉత్తరాషాఢ-1 | వృశ్చికం Simple<br>కుజ<br>విశాఖ-4,<br>అనూరాధ: 1,2,3,4<br>జేష్ఠ:1,2,3,4 | తుల-Signor<br>శుక్ర<br>చిత్త-3,4<br>స్వాతి-1,2,3,4<br>విశాఖ: 1,2,3 | కన్య-Order<br>బుధ<br>ఉత్తర-2,3,4,<br>హస్త- 1,2,3,4,<br>చిత్త : 1,2, |
| Sagathorus | Scorpio | Libra | Virgo |

ప్రతి లెవెల్‌లో ఉన్న ఆవరణలోని అదృశ్య గోళములోని ద్రవ్యరాశిలో 4వ భాగము మాత్రమే కుదింపబడి దృశ్యమానమగు రూప స్థాయికి వచ్చును. మిగిలిన 3 భాగములు అరూప స్థితిలో ఉండి రూప స్థితితో అనుసంధానపడి ద్రవ్య సమతుల్యతను కాపాడునట్లుగా పనిచేయును.

పైన చూపిన రాశి చక్రపటములో 12 గదులుగా చూపబడిన భాగములు అరూప స్థితిలో ఉన్నవి. లోపల ఒకే చతురస్రముగాగల నాలుగు గదుల ప్రమాణము గల భాగము రూప స్థితిలోను ఉండును. దీనినే 16 భాగములలో నాలుగవ భాగము రూపస్థితి. మొత్తములో మూడవ వంతు అరూప స్థితి. ఈ రెండు స్థాయిలలో ద్రవ్య సమతుల్యత కొరకే రాశి చక్ర ఆవరణ హద్దులు తమ క్రియా విధానమును ఎల్లప్పుడూ నడిపించుచుండును. అనగా12 రాశులలోని ప్రతిరాశి ఆ ఆవరణ కేంద్రము వైపునకు తమ ఫోర్సులను ప్రసరించునట్లు చేయుచుండును.

జ్యోతిశ్శాస్త్రమున ''రాశిచక్రము'' అను పదము మనకు కనబడుచుండును. జీవుల సమూహము అని ఈ పదమునకు అర్థము. ఈ జీవుల సమూహ ఆవరణ ఒక వృత్తాకారము. దానికి ఒక కేంద్రము ఉన్నది. ఆకేంద్రముపై విశ్వ ప్రజ్ఞ ప్రమేయము కేంద్రీకృతమై ఉన్నది.

అదియే ఈ సృష్టి నడకకు మూలము. ఈ సృష్టి గమనము దానిలోని జీవరాశికి పరిణతిని కల్పించును. దార్శనికులైన ఋషిపుంగవులు మనము ఉన్న సూర్యకుటుంబమును, మిగిలిన నక్షత్ర మండలములను జాగ్రత్తగా పరిశీలించి మొత్తము రాశిని 12 భాగములుగ విభజించి ఆ 12 రాశుల లక్షణములను క్రోడీకరించి సంకేత పరచిరి. ఒక్కొక్క రాశిని వీక్షించి అది కనబరచు ఆకారములను సంకేత పరచిరి. సృష్టి వైచిత్ర్యమునే రాశుల చిత్రములుగా



మనముందు దర్శనమిచ్చుచున్నవి. ఈ ఆకారములే భావరూపములుగా భౌతిక మనస్సునందు వర్తించుచున్నవి. వీటి వలన ఏర్పడిన ప్రవర్తన వలననే విశ్వములోని జీవాణువులు ఖనిజరూపముగను, వృక్షరూపముగను, జంతు రూపముగను, నరరూపముగను, ఉన్నత మానవరూపముగను పరిణామమును చెందుచూ ఈ రూపములన్నింటినీ ఒకదాని తరువాత ఇంకొకదానిని అతిక్రమించుచున్నది.

ఒక సూర్యబిందువు సూర్యుడుగా ఎదిగి పెద్దవాడగును. అనుభవమును గడించును. అతని అనుభూతి ద్వారమున ప్రతి గ్రహ గోళమును తనకంటె మిన్నయైనదిగా రూపొందుటకు అవకాశమిచ్చును. ప్రతిగ్రహ గోళముపై జీవరాశి ఉన్నది. (జీవరాశి విశ్వము అంతటా నిండి నిబిడీకృతమైఉన్నది. ప్రతి గ్రహము తన చుట్టూ తాను తిరుగుట వలన ఆ జీవరాశి ఆ గ్రహావరణను స్పృశించుచూ ఉండును. అనగా ఆవరణను ''బోర్'' చేసుకొనుచూ తిరుగుట స్పృశించుట జరుగుచున్నది. ఈ విధమైన గతి వలన ప్రతి గ్రహము తన అణుసముదాయములో సమస్త గ్రహముల మూల తత్వములను పొదివికొనును. కాని ఆ గ్రహమునకు సంబంధించిన ఒకే ఒక మూలతత్వము ప్రధాన తత్వముగా క్రియాశీలత్వమును నెరపును. ఈ సూత్రమే ఆ సౌరకుటుంబములోని సూర్యునకు కూడ వర్తించును. ఇట్టి సౌర కుటుంబములు 12 కలిసి ఒక గుంపుగా ఉన్నవి. ఈ సమూహము మొత్తము ఒక మహాసూర్యుని చుట్టూ పరిభ్రమించుచున్నది. ఒక గురువు పరిణతి చెందిన శిష్యునకు ఉపదేశమును అనుగ్రహించినట్లుగా మహాసూర్యుడు వెలుగులను ప్రసరించును. ఒక దివ్య సంకల్పమునుండి బహిర్గమించు దివ్యోపదేశమువలె ఈ ప్రక్రియ జరుగుచున్నది. ఈ వెలుగునే ఇతర గ్రహములు పంచుకొనుచున్నవి. ఈ ఉపదేశము వలననే జీవులు పరిణతిని పొందుచున్నవి. ప్రతి గ్రహము ఆ వెలుగునకు ఒక్కొక్క విధముగ

స్పందించును. ఒక్కొక్క విధముగ ఆవెలుగును వరావర్తనము నొందించును. ప్రతి గ్రహము విడుదలచేయు వైబ్రేషన్ లోనికి ఆవెలుగులు జొరబడును. అవి పీల్చుకొనును. తమ పరిమిత ప్రజ్ఞ ననుసరించి వాటిలో తమకు అవసరమైనవాటి గ్రహించి మిటిలినవాటిని ఆ ప్రజ్ఞ త్రోసివేయును. అదే విదముగ మానవ ప్రజ్ఞ అన్ని గ్రహములనుండి వచ్చు అనేకవిషయములలో తమకు అవసరమైనవాటిని గ్రహించి మిగిలినవాటిని త్రోసివేయును. ఆ విధముగ విశ్వకేంద్రమునుండి విశ్వప్రణాళిక రేడియేట్ అగుచుండగా దానినుండి మహాసూర్యులు, మహాసూర్యులనుండి సూర్యులు, సూర్యులనుండి గ్రహములు, ఉపగ్రహములు, వీటన్నింటినుండి జీవులు తమ తమ ఆధ్యాత్మిక ఉన్నతికి అవసరమైన ప్రణళికను, తదనుగుణ జీవనప్రణాళికను పొంది పరణతి చెందుచున్నవి. ఒక స్థూల అస్థిత్వమునకు గల ఈథరిక్ ఆవరణ లేక ప్రజ్ఞ చలన ఆవరణ గ్రహించి తన చైతన్య ద్రవ్యరాశిని పెంపొందించుకొనుచూ తను తనచుట్టూతాను తిరుగు వేగమును పెంపొందించుకొనుచూ, తన గురుత్వాకర్షణను, పెంపొందించుకొనును. తన గురుత్వాకర్షణ పెరిగినకొలది తన గ్రాహ్యత వేగము పెరిగి తనను తాను వృద్ధి పరచుకొనును. ఒక క్రమపద్ధతిలో ఆధ్యాత్మిక వికాస అనుసరణలో విశ్వ ప్రణాళికలోని తన ఉన్నతికి నిర్దేశించబడిన ప్రణాళికను పొందిపుచ్చుకొని పూర్తిచేసినచో తన మూల సూర్యతత్వము అనగా విశ్వావరణలోని తన బిందు స్థితికి ఇంక నిర్వర్తించ వలసిన ప్రణాళిక లేనందువల్ల, ఆ మన్వంతరములో లేక ఆకల్పములో నిర్ణయించబడిన ప్రోగ్రామ్ పూర్తి అగుటవలన అప్పటికి జనన మరణ ప్రక్రియ ఆగి పోయి స్థిరముగ ఉండును. మరల తరువాతి మన్వంతరమున తదనంతర ఉన్నతి కార్యక్రమము మరల మొదలగును.

మానవునకు నిద్ర, రోజునకు రాత్రి, నెలకు అమావాస్య, యుగమునకు యుగ సంధికాలము, ఈవిధముగ అనేక అభేధ్య చీకటి



పొరలలో ఈ జగత్తుయొక్క అగోచర ప్రణాళిక దాగి రూపుదిద్దుకొనుచున్నది. ఈ సృష్టి యొక్క మహోన్నత ప్రణాళికా రచన అనేక పిరియడ్స్‌గా దాగి ఉన్నది. ఈ ప్రణాళిక అటు బ్రహ్మాండములో అతి విస్తృతముగను, ఇటు పరమాణువులో అతి సూక్ష్మముగను దాగి ఉన్నది. మానవుడు జీవాణువు నుండి క్రమముగ ఎదిగి ఈ రెంటి మధ్యన ఉన్నాడు. ఈ బలిపీఠముపై మానవుడు తన సర్వస్వమును సమర్పణ చేయవలయును. తానొనర్చు ప్రతి కర్మ తన ఆధ్యాత్మిక ఉన్నతి కొరకే అనే అభిప్రాయమున తన జీవితమును కొనసాగించవలయును. అప్పడే అతని ఆధ్యాత్మిక ఉన్నతి వృద్ధి అగును. ఇచట పరిణామము చెందునది అతని ఆత్మయే కాని అతని భౌతిక స్థితిగతులుకావు. అతని ఆధ్యాత్మిక ఉన్నత గతికి గల అవరోధములను త్రోసివేసి అబేధ్యమార్గమును సరళగతిగా మార్చుట అతని మార్గమగును. అది అతని ప్రమేయముననే జరుగును.

సూర్యుని చుట్టనూ గల భూప్రదక్షిణ మార్గము ఈ జీవులు ఉద్భవించుటకు సారవంతమైన నేలగా ఉండి ఈ నేల ఎప్పటికప్పుడు నూతన మార్గమును సూర్య గ్రహాదుల గమనము వలన పొందుచూ పరిణతిని పొందుచూ మరింత సారవంతమగుచు ప్రతి జీవి రూపుదిద్దుకొనుచున్నది. ఈ భూ ప్రదక్షిణ వలన జీవులకు సారశక్తి సహాయము (జీవులకు అవసరమైన పౌష్టికత లేక ప్రాణశక్తి లేక జీవశక్తి)అందుచున్నది. ఒక ప్రదక్షిణను 360 భాగములుగా విభజించి ఆ ప్రాణశక్తి పొందు వైరుధ్యములను, వివిధరీతులను ఋషులు గమనించి ప్రకటించిరి. ఈ 360 భాగములను మరల 12 భాగములు చేసి అందుగల చలన రాశుల ప్రజ్ఞ ప్రభావములను వాటి కారకత్వములుగా ప్రకటించిరి. అనగా ప్రతి 30 భాగములలో లేక 30డిగ్రీలలో రాశి లక్షణములను వాటివలన జీవుల ప్రతిస్పందనలను క్రోడీకరించిరి. అందువలననే ఋషులు దీనిని రాశిచక్రమని నామకరణము చేసిరి. ఇది (ఈరాశిచక్రము) ఈ భూమి చుట్టునూ

దాని జిలుగు వెలుగుల పొరలవలె నిండి నిబిడీకృతమై యున్నది. ఈ వెలుగుల వెల్లువలోనే జీవ పరిణామ ప్రణాళిక దాగి ఉన్నది. ఈ విధమైన రాశిచక్రము జీవులకు, గ్రహములకు, విశ్వమునకు, కాలమునకు ఉండి అనంతకాలము ముందుకు సాగుచున్నది.

ఒక జాతకుని రాశి చక్రము అతని జీవిత సన్నివేశములను అనుగ్రహించును. ఈ రాశిచక్రవధము సాధకునకు ముఖ్యమైన సిద్ధాంత ప్రజ్ఞను, ఆచరణమార్గమును సూచించుచున్నది. అధస్థాయిలోనున్న మానవునకు ఈ రాశిచక్రము అతని పరిమిత స్థూల విషయములనే సూచించును. ఉన్నత ఆత్మైక పధమునందున్న మానవునకు మోక్షపధమును సూచించును. పరిమితత్వములో అతనిని అదుపులో ఉంచును. ఈ రాశిచక్రము అతనికి ఆధ్యాత్మిక పధమునకు అవసరమైన శిక్షణ నొసంగి రక్షించును. ఇదంతయు అతని అదృష్టము యొక్క పరిమితులలో సంభవించును. పరిమితులను దాటి ఆత్మ వికాసమొందుచున్న మానవునకు ఇదే రాశి చక్రము మార్గదర్శకమును నెఱపును. బంధవిముక్తి పధమును చూపును. తన కంటే క్రింది స్థాయిలో నున్న జీవులపై కరుణ వహించి వారిని బంధ విమక్తులనుగావించు కైవన శక్తినికూడా అతనికి అనుగ్రహించును. మూడవ దశలో ఇది మరల అతనికి త్యాగ భూమికను రూపొందించును. దానివలన అతనిని అనుసరించువారు ఉద్ధరింవబడుదురు. ఇది ప్రతిఫలాపేక్షలేని సేవాధర్మమగును. దానివలన సహచరుల అభ్యుదయమే అతనికి వేతన రూపముగా లభించును.

ప్రతి మానవుని జీవితము అతని ఆత్మబిందువు చుట్టూ ఒక సర్క్యులర్ ఆవరణగా ఉన్న రాశి (ఇతర జీవరాశి) పైన వాటితో తనకు గల అనుసంధానతపైన, వాటిని 12 రాశులుగా చేసిన విభజనలోని స్థితి గతులపైన ఆధారపడి ఉండును. ప్రతి జన్మకు ఒక రాశిచక్రము ఏర్పడును. ఆరాశి చక్రము ద్వాదశ భావాత్మకముగ ఉండును. ఒక్కొక్క రాశి తన మూల ప్రజ్ఞ ప్రభావముతో కారకత్వములను



ప్రసరించును. ఆ కారకత్వభావములు ఏరాశికి వాటికి ప్రత్యేకముగ ఉండును. మేషము నుండి మీనము వరకు వేటికి వాటికి ప్రత్యేక లక్షణములు ఉండును. ఒక జీవి జన్మించిన జన్మ రాశి నుండి జన్మ రాశిని ఒకటవ రాశిగా, రెండవరాశిని రెండవదిగా, ఇట్లు 12 రాశు లకు జన్మ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ, షష్ఠ, సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశ, వ్యయ భావములు నిర్ణయించబడినవి. అనగా రాశులకు సహజ అక్షణములు, జన్మ స్థానమునుబట్టి భావములు ఉన్నవి. (మానవునకు స్వభావము ఎట్టిదో అట్లే రాశి స్థానమునుబట్టి భావములు అట్టివి.) ఒక జాతకుడు జన్మను పొందిన స్థానము, అప్పటికి అక్కడ ఆయారాశులలో ఉన్న గ్రహ స్థితితులు, ఆ గ్రహముల కారకత్వములు, కూడా జాతకుని జీవితమును ప్రభావితము చేయును. అతనికి గల ఇతర సంబంధములయిన తల్లి, తండ్రి, పిల్లలు, సంఘపరిస్థితులు మొదలగునవి జాతకునిపై ఉండుటను గమనించగలము.

ద్వాదశ భావాత్మకమగు రాశి చక్రము ననుసరించి అతని దేహాంగముల స్థితిని తెలియజేయవచ్చును. జాతకచక్రము లగ్నం యొక్క బిందువుతో ఆరంభమయి అది ప్రధమభావముగా,ఆ తరువాతది ద్వితీయభావముగా రాశి సంకేతము ననుసరించిన భావము ప్రాధాన్యము వహించును.

లగ్న భావము (లగ్నము ఉన్న రాశి) - “తను” - అనగా శరీర సౌష్టవము, రూపము, ఆయువు, ఆరోగ్యం, గుణగణాదులు, శీలం, శరీరంలో శిరస్సును తెలియచేస్తుంది.

ద్వితీయ భావము - “ధన” - భాగ్యం, వాక్కు, కుటుంబం, ముఖము, కుడికన్ను, దంతసిరి(ఆహార సౌఖ్యం) దాతృత్వం, మృత్యువు వీటిని తెలియజేస్తుంది.

తృతీయభావము - “భాతృ” - సోదరులు, సోదరీలు(తనకన్న చిన్నవారు), సాహసం, తనఅనుచరులు, వ్యక్తవరచేవిధానము

(కమ్యూనికేషన్స్) ప్రజ్ఞాపాటవాలు, నైపుణ్యం, వ్యాపార దక్షత, భుజము, భాహువులను, తెలియజేస్తుంది.

చతుర్థభావము - "మాతృ" - తల్లి, స్వంత ఇల్లు, కార్యాలయం, భావోద్రేకాలు, గృహసౌఖ్యం, భూవసతి, వాహనయోగం, విద్య(జీవనోపాధికి), మానసిక ప్రశాంతి, గుండె ఊపిరి తిత్తులను తెలియజేస్తుంది.

పంచమభావము - "పుత్ర" - సంతానం, మేధ, సృజనాత్మకత, మంత్ర సిద్ధి, దైవభక్తి, మొదలగువాటిని తెలియజేస్తుంది.

షష్టమభావము - ''శత్రు'' - అనారోగ్యం, గాయాలు, ఋణాలు, మేనమామ, శత్రువులు, ప్రత్యర్థులను తెలియజేస్తుంది.

సప్తమభావము - ''కళత్రం' - జీవిత భాగస్వామి, వైవాహిక జీవితం, జననేంద్రియాలు, సంతానోత్పత్తి, వ్యాపారంలో భాగస్వామి,

అష్టమభావము - "ఆయు" - వినాశం, ప్రమాదాలు, శారీరక బాధలు, వారసత్వ సంపద, మృత్యువు, ఇన్సూరెన్స్ లగురించి తెలియజేస్తుంది.

నవమభావము - ''భాగ్య'' - అదృష్టం, ఐశ్వర్యం, గురువు, తండ్రి, ఆధ్యాత్మిక ఉన్నతి, వేదశాస్త్ర పరిజ్ఞానం, సాధన తీర్థయాత్రలు, విదేశీయానం, మనుమలు, మనమరాండ్రు ల గురించి తెలియజేయును.

దశమభావం - "పితృ"- వృత్తి, అధికాము, గౌరవ సన్మానాలు, పదవి, ఘనతలు, మోక్షం, మొదలగునవి తెలియజేస్తుంది.

ఏకాదశ భావం - ''లాభస్థానం'' - అనుకోనివి కలిసి వచ్చిశ్రీమంతులయ్యే అవకాశం, శుభవార్తలు, ధనప్రాప్తి, అన్న లేక అక్క - మిత్రులవల్ల కలిగే లాభం లేక నష్టం, దూరప్రయాణాలు, విమానయానం, వినోదము మొదలగునవి.

ద్వాదశ భావం - ''నష్టములు'' - వృధాఖర్చులు, వ్యయం, విదేశాలు, బంధనం, మృత్యువు, సాధన, బంధవిముక్తి మొదలగువాటిని తెలియజేస్తుంది.



సూర్యాది నవగ్రహాలు, ప్రతీవ్యక్తి జన్మకుండలిని(జన్మలగ్నంతో మొదలయ్యే మదటి భావంనుంచి తిరిగి లగ్నబిందువుతోముగిసే 12వ భావము వరకు వివిధరాశులలో ఉండి - ఆయాగ్రహం ఉన్న రాశి ఫలం, ఏనక్షత్రములో ఉన్నదో ఆనక్షత్రాధిపతితో గ్రహానికి గల (శత్రు మిత్ర సమ - అతిమిత్ర, అతి శత్రు, సమ శత్రు - ఉచ్ఛ,పరమోచ్ఛ-నీచ, అతినీచ - స్వక్షేత్ర, శత్రుక్షేత్ర) వంటి అనేక సమీకరణాలను అనుసరించి - శుభాశుభ ఫలితాలను, ఆయాగ్రహాల మహాదశ, అంతర్దశ, విదశ, సూక్ష్మదశ, ప్రాణదశల అంతరాల సమయంలో **(pinpointed time)** ఇస్తాయన్నది జ్యోతిషంలో ప్రధానంగా శ్రీపరాశరమహర్షి వివరించిన పరాశరసంహిత అనే జోతిశ్శాస్త్రగ్రంధంలో తెలియజేశారు.

రెండవ దశలో వ్యక్తిత్వ స్థాయికి ఎదిగినపుడు ఈ ద్వాదశ భావముల ప్రభావము క్రమముగ కనుమరగైపోవును. గ్రహములు ,ద్వాదశ రాశులుమాత్రమే అతనిని నిత్యకృత్యములలో ప్రభావితము చేయును. ఈ గ్రహములనుండి, నక్షత్రముల నుండి ప్రసరించు ప్రజ్ఞా భావములను రాశి చక్రములోనికి ప్రసరించి రాశి చక్రమును ప్రభావితము చేయును. ఆ ప్రభావముతో అతని జీవనప్రణాళిక నిర్వహించబడును.

కంటికి కనిపించని శక్తి కేంద్రములు విలసిల్లుచున్న సాధకుని వెన్నెముక అనగా సాధకుని బ్రహ్మదండము మీదుగా రాశి చక్రము మొత్తము నిలువుగా రెండు అర్ధభాగములుగా మడతబెట్టబడుచున్నది. ఇప్పుడు సాధకుడు దశమ భావకేంద్రమును తన శిరస్సుపైనను, చతుర్థభావమును తన పాదముల వద్దను గుర్తించును. దశమభావము నుండి చతుర్థభావము వరకు అతని అవరోహణమార్గము (ఇడనాడి మార్గము) సూచించబడుచున్నది. చతుర్థభావము నుండి దశమ భావకేంద్రము వరకు ఆరోహణమార్గము పింగళ నాడి మార్గము సూచించబడుచున్నది.

ప్రతి అస్థిత్వము తనచుట్టూ తాను తిరుగుచూ ఒక కేంద్ర

అస్థిత్వము చుట్టూ తిరుగుట జరుగుచున్నది. దీనివలన కాలము అనే సారూప్య మానము ఏర్పడినది. సూక్ష్మాతి సూక్ష్మ అస్థిత్వముల నుండి మహా అస్థిత్వములవరకు ఈ కాలము ఉన్నది. ఒకదానిచుట్టూ ఒకటి తిరుగుటవలన మనము ఒక ఆవరణలోని ద్రవ్యరాశిని 12 రాశులుగా చేసినామా, లేక కాలమును 12 భాగములుగా చేసినామా అనేవిషయము కలగావులగముగ ఉన్నది. అందువలన ఒక్కొక్కసారి కాలమును 12 భాగములు చేసినట్లుగా అనిపించును. అందువలన స్పేస్, పిక్చర్, కాలములు విడదీయరానివి. ఇవి సృష్టి అయిన వెంటనే కలిసి ఉండును.

స్థూల ఆకాశము స్థూల రాశి చక్రము, సూక్ష్మ ఆవరణ సూక్ష్మ రాశిచక్రము, అదేవిధముగ మహాపరనిర్వాణ వరకు గల అన్ని లెవెల్స్‌లో ఆయా లెవెల్స్‌లోని ద్రవ్యరాశితో కూడిన రాశి చక్రము ఉండును. అనగా ఒక జాతకునకు సూక్ష్మాతి సూక్ష్మముగ అనేక రాశి చక్రములు ఉండును. వీటి ప్రభావము ఆయాలెవెల్స్‌లో ఉండును. ప్రతి లెవెల్ లో ఒక జాతకుని ఆవరణ దాని చుట్టూ విశ్వావరణ అందులో గ్రహముల ప్రజ్ఞావరణలు ఉండి వాటి ప్రభావమును ప్రకటితము చేయుచుండును.

నిజమైన సాధకుడు తను, తన ఆవరణ గ్రహముల, రాశుల ప్రభావముల వరస్పరత్వమును దర్శించును. యోగమును సాధనచేయుచూ వైవిధ్యములను అతిక్రమించును. సాధకుడు బ్రహ్మాండ ప్రజ్ఞలోని తన సహజత్వమును ప్రత్యేకత్వమును గమనించును.

రాశిచక్రములో చూపిన విధముగ మేష తులారాశుల మొదలులు రెండు చివరలుగను కలుపు రేఖ, మకర కర్కాటకముల మొదలులు రెండు చివరలుగను కలుపు రేఖలు ఒకదానికి ఒకటి లంబములుగా ఖండించుకొనును. వీని వలన ఏర్పడిన చతుర్భుజము ఆ జాతకుని విష్ణు తత్వము ప్రకటితము చేయును. ఈ చతుర్భుజములో కేంద్రమును ఆనుకొని సాలుగు చతురస్రములుకలవు. ఒక్కొక్క



చతురస్రము రాశిలో ఒక పాదముగా నున్నది. చతుర్భుజములోని నాలుగు బిందు స్థితులు క్రమముగ అగ్ని,వాయు, జల, పృధ్వీ తత్వములు. ఈ బిందువుల ద్వారా భిన్న భిన్న స్థాయిలలో (స్థూలము నుండి మహావరనిర్వాణ వరకు సాధకునకు దివ్య బోధనలు దివ్యోపదేశములు లభించును.) చతుర్ధ దశమ కేంద్రములను కలుపు నిలువు రేఖ బ్రహ్మదండమును సూచించును. చతుర్ధస్థాన కేంద్రము బ్రహ్మరంధ్రమును సూచించును. ఇట్టి అమరిక అతని జ్ఞానోదయమునకు, ఆత్మ వికాసమునకు దోహదకారియగుచున్నది.

ఒక ఇవల్యూషన్, ఒక ఇన్వల్యూషన్ మధ్య కాలము ఒక పిరియడ్‌గా జీవము, విశ్వముల చలనములు గతిని నిర్వర్తించుచున్నవి. ఈ గతి మేషముతో మొదలయి మీనముతో అంతమగును. ఈ 12 రాశులుగా ఉన్న మేషము నుండి మీనము వరకు గల రాశులు ఒక జాతకునికి ఆధ్యాత్మిక పురోగతిని ఏవిధముగ ఇచ్చునో జోతిశ్శాస్త్రతము ఏవిధముగ వివరించినది తెలునుకొనవలసి ఉన్నది. ఆతరువాత మాస్టరుగారు ఈ రాశి చక్రమును గురించి ఏమి చెప్పినది తెలుసుకున్నగాని మనయోగము ఏవిధముగ జాధకునికి ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగించును అనేవిషయములు అవగాహనకు రావు.

మిగిలిన విషయములు . . . . రాబోవు సంచికలో

# పిడుగురాళ్ళ యోగా స్కూల్ వారి కుంభకోణయాత్ర

## చైతన్యంలోకి ప్రయాణం-

పవిత్ర కావేరినదీతీరాన - అమృతకుంభంలో - గత జల ప్రళయంలో యావత్‌జీవరాశి నశించిపోయే సందర్భంలో ప్రతి జీవి తాలూకు బీజరూపాలను రక్షించటం జరిగిందట- అందుకే "కుంభకోణం" కుంభేశ్వరుని ఆలయం ఎంతో విఖ్యాతి చెందాయి.

అటువంటి దివ్యస్థలం కావటం వల్లనే కాబోలు 1910-మే నెలలో ఆదిపరబ్రహ్మాంశ సంభూతులైన శ్రీకంచుపాటి వెంకట్రావు వెంకాస్వామిరావు హెయిలీ తోకచుక్కద్వారా పొందిన దివ్యప్రజ్ఞతో మాస్టర్ సి.వి.వి. గా ఒక నూతనయోగానికి ఆవిష్కర్తలైయ్యారు.

అందుకని ముస్లింలకు మక్కాలాగా, క్రైస్తవులకు జెరుసలేంలాగా, మాస్టర్ యోగసాధకులకు కుంభకోణం ఒక పవిత్రస్థలం. తిరిగి పునరుత్తేజితులవటానికి బ్యాటరీ రీ-చార్జ్ చేసుకోటానికి - క్రొత్త స్ఫూర్తినీ నూతనోత్తేజాన్ని, మార్గదర్శకత్వాన్ని నిరంతరం పొందటానికి - ఈ కుంభకోణయాత్ర ఎంతగానో ప్రోత్సాహపరుస్తుందన్న విషయం యోగమిత్రులందరకు అనుభవంలో ఉన్నదే!

నవంబర్ నెల 2014 - 1వ తారీఖున పిడుగురాళ్ళ యోగాస్కూల్‌నుండి 40 మంది యోగసాధకులు శ్రీ ఎ.నాగేశ్వరరావు ఏర్పాటుచేసిన టూరిస్టుబస్సులో దక్షినదేశ యాత్రకు బయలుదేరిరి.

హైదరాబాద్ నుండి నేను నేరుగా వారిని కుంభకోణంలో కలవటంతో నేను ఆ బృందంలొ సభ్యుడైనాను. వారందరు ఉదయం 11-00 గంటలకు చేరగా నేను వారితో మధ్యాహ్నం 3గంటలకు చేరాను.

బస్‌లో వచ్చిన సాధకులు కాకుండా పిడుగురాళ్ళ నుండి కొందరు, మద్రాసునుండి కొందరు, వచ్చి మాతో కలిసినారు. మేము అందరము మొత్తము 53 మంది సాధకులమయినాము. ఇంత మందిమి కలిసి కుంభకోణం యోగాస్కూల్‌లో సాధన చేసుకొను భాగ్యము కలిగినది. 3,4,5 తారీఖులు యోగాస్కూలులో ఉండి సాధనచేసుకొను భాగ్యము కలిగినది.



ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు భోజనాదికాలు ముగించుకొని సాయంత్రం 4గంటలకు మాస్టరుగారియింటి ఎదురుగా ఉన్న యోగాస్కూల్‌లో అందరం సమావేశమయ్యాము.

అరుంధతీ నక్షత్రం గురించి వివరించి "అరుంధతి రెగ్యులేషన్స్" పిడుగురాళ్ళ యోగాస్కూల్ గైడ్ శ్రీ జానపాటి నారాయణమూర్తిగారు వివరించారు. "అరుంధతి" నక్షత్రం జంట తారలలో ఒకటి. వశిష్ఠ-అరుంధతీ నక్షత్రములు ఒక జంట.(డబుల్ స్టార్). దీనిని పల్సర్ స్టార్ అంటారు. ఈ రెండు నక్షత్రాలు ఒకదానిచుట్టూ ఒకటి తిరుగుతవి. ఈ స్టార్‌లు అత్యంత సూక్ష్మమైన ప్రొటాన్ పదార్ధముతో నిండి ఉండటంవల్ల వీటికి అయస్కాంత ఆకర్షణ పెచ్చు. కేంద్రములో ఉన్న సూక్ష్మతను బట్టి దాని మాగ్నెటిక్ పవర్ పెరుగుతుంది. అవి పరిమాణంలో చిన్నవయినను ఎంతో పెద్ద గ్రహములనుకూడా తమచుట్టూ త్రిప్పుకొనగలవు.

మన సౌర కుటుంబాన్ని కంట్రోల్ చేసే శక్తి ప్రోటాన్ నక్షత్రమయిన అరుంధతీ నక్షత్రమునకు ఉన్నది.

జీవులు మానిఫెస్ట్ అయ్యేటప్పుడు అరుంధతీ నక్షత్రంగుండా దిగివచ్చుట జరుగును. మాన్‌ఫారమ్ యొక్క "ఉయ్" లెవెల్ నుండి వచ్చు ఫోర్స్‌లు అరుంధతీ నక్షత్రం ద్వారా సూర్యకుటుంబంలోనికి వచ్చుట వల్ల ఇది మనకు ఒక మెరిడియన్ స్థానము అయినది. అందువల్లనే దీనిని వివాహ సమయమున దంపతులకు చూపించుట జరుగుచున్నది. ఈ నక్షత్ర ప్రజ్ఞ మానవ రాశి చక్రము మీద పని చేయును. అందువలననే మాస్టరుగారు అరుంధతీ నక్షత్రమును తమ నామములలో ప్రస్థావించుట జరిగినది. ఆ రెగ్యులేషన్స్‌ను శ్రీ నారాయణమూర్తి గారు ఈ రోజు చేయించుట జరిగినది. అవి చేయుచున్నప్పుడు సాధకులకు మంచి యోగ అనుభూతులు వచ్చినవి. ఈ అరుంధతీ రెగ్యులేషన్స్ సాధకుల అంతర్గత లెవెల్స్‌ను వారి "ఉయ్" లెవెల్ వరకు శుద్ధిచేయును. మాస్టరుగారి కోర్స్‌లు చేయటం వల్ల సాధకుని మూలం అయిన మైండ్ రూట్ యొక్క ఇండివిడ్యువ్యాలిటీ క్రమ క్రమముగ డెవెలప్ అవుతూ ఇండిపెండెన్స్‌ను పొందుతూ ఉంటుంది.

మాస్టరుగారు ఇచ్చిన కోర్స్‌లను చేయటం వల్ల "ఇన్నర్ వాయిస్", "ఇన్నర్ కన్సల్టేషన్" మొదలవుతుంది. అంటే అవసరమైన విషయాలు అంతర్యములోనే తెలియచేయబడతాయి.

ఐతే సాధకునిలో ఈ కన్సల్టేషన్ మొదలయ్యేదెప్పుడంటే - అతని హృదయస్పందన నిలచిపోయేటప్పుడు(మొదటి కటాఫ్ దగ్గర ఆగిపోయినప్పుడు) అన్‌బ్రేకింగ్ కాన్షస్‌నెస్ ఉంటుంది. ఈ కన్సల్టేషన్ తన గురువు హయ్యర్‌తో గానీ, లేక తనహయ్యర్‌తో గానీ ఉంటుంది.

మానవునకు మైండ్ ప్రధానమైనది. ప్రతి మానవునకు తనదైన ప్రత్యేకమైన మైండ్ (మనస్సు) ఉంటుంది. ఈ మనస్సునే మనము ఒక లెవెల్‌లో ప్రాణము అంటాము. ఈ మైండ్ మరి కొంత బాహ్యపదార్ధము కలిస్తే అది ఒక మానవ రూపము. ప్రతి మానవుని మైండ్ మూలము (మైండ్ రూట్)విశ్వాతీతము.

ప్రతివాడి కుండలినిలోనూ నిక్షిప్తంగా ఉన్న మెమొరాండమ్ వల్ల పొందిన ప్రోగ్రామ్ వర్కౌట్ అవటానికి మానవుని అంతర్గత ఆవరణలలోని ద్రవ్యరాశిని ప్రచోదనము (యాక్టివేట్) చేయవలసి ఉంటుంది. సాధారణ మానవులలో ఈ యాక్టివిటీ గ్రహముల ద్వారా జరుగుతుంది. కానీ సాధకులలో ఈ యాక్టివిటీ సాధకుని హయ్యర్ వలన జరుగుతుంది. ఇలాంటి స్థితి రావటం సాధనలో ఒక మెట్టు అయినప్పుడు, ఈ కార్యక్రమమునకు అవసరమైన ఆజ్ఞలను హయ్యర్ ఇస్తుంది. ఈ హయ్యర్‌తో కన్సల్ట్ అగుట వలన సాధకునిలో జరుగు ఆధ్యాత్మిక ఉన్నతి తెలియచేయబడుతుంది.

ఇవి ఆనాటి యోగమిత్రులనుద్దేశించి గైడ్ శ్రీనారాయణమూర్తిగారు చెప్పిన ప్రసంగంలోని కొన్ని విశేషాలు.

**4-11-2014** మంగళవారం నాడు ఉదయం ఆరోజుచేయబోయే రంధ్రా రెగ్యులేషన్స్ గురించి వాటి ప్రాముఖ్యత గురించి ఈక్రింది విధంగా వివరించారు.

మనకు కనబడే "మాన్ ఫారమ్" అంతర్గతంగా ఎన్నో లెవెల్స్ ఉన్నాయి. ప్రతి లెవెల్ ఒక క్లోజ్డ్ సర్క్యూట్. ఈ క్లోజ్డ్ సర్క్యూట్ లోపల ఒక ఆవరణ. ఆ ఆవరణలో మాన్ ఫారమ్‌కు మూలము అయిన మైండ్ రూట్ సంచరిస్తుంది. అది అక్కడ



ఆవరణలో సంచరించి అక్కడినుండి వెళ్ళాలి అని అనుకున్నప్పుడు ఆ ఆవరణకు ఒక రంధ్రమును ఏర్పరచుకొని అచటినుండి తన ఇంకొక ఆవరణకు ప్రయాణిస్తుంది. ఈ రంధ్రమును బ్రహ్మరంధ్రము అంటారు. మాస్టరుగారు ఇలాంటి ఆవరణలను కోటింగ్స్ అన్నారు. మాన్‌ఫారమ్ యొక్క మైండ్ రూట్ తనకు బాహ్యమున ఒక కోటింగ్ మీద ఇంకొక కోటింగ్ ఉండునట్లుగా అనేక కోటింగ్ లను ఏర్పరచుకొని వాటిని తన రక్షణకవచములుగా ఉంచుకొనినది. ఈ విధమయిన కోటింగ్‌లు కొన్ని వేలు ఉన్నవి. మైండ్ రూట్ తన బాహ్యకోటింగ్ ద్వారా విశ్వములో వ్యక్తమగుచున్నది. ప్రతి కోటింగ్ కు ఒక రంధ్రము ఏర్పరచుకొనినది. ఆ రంధ్రమునుండి ఆకోటింగ్ బాహ్యమునకు వచ్చు వీలును కల్పించుకొనినది. అదే విధముగ బాహ్యకోటింగ్ నుండి తన అంతర్‌కోటింగ్‌నకు కూడా వెళ్ళగలదు.

తననుండి తను స్రవించు చిక్కబడిన ద్రవ్యరాశిని తనమూలమునుండి ఒకదానినుండి దాని తరువాత ఉన్న కోటింగ్ లోనికి నెట్టు పనిని చేయును. అందువలన తన కడగట్టు కొటింగ్ అతి సాంద్రతరముగ ఉండి అతి జిడ్డుగ ఉండును. ఈ విధముగ జిడ్డగు విధానములో మొట్టమొదటి జిడ్డు ద్రవ్యరాశి వైలెట్ కలర్‌ను పొందినది. ఈ విధముగ కలర్ అనేది ఏర్పడినది. ఆ వైలెట్ కలర్ ఇంకా జిడ్డయి, ఇంకా జిడ్డయి ఇంద్రధనస్సులోని 7 కలర్‌లు ఏర్పడినవి.

ఈ విధముగ మాన్ యొక్క మైండ్‌రూట్ తన కోటింగ్‌లలోని జిడ్డును తొలగించుకొనుటకు తన బాహ్యకోటింగ్‌ను విశ్వావరణ లోనికి నెట్టుట జరిగినది. అది విశ్వములో తన స్పెసిఫిక్ నుండి నెట్టబడిన మాన్ ఎనర్జీతో కలిసి ఒక స్పిరిచ్యువల్ ఫారమ్ అయినది. ఆ స్పిరిచ్యువల్ ఫారమ్‌ను తన డెవలప్‌మెంట్ కొరకు ఉపయోగించుకొనుటకు స్థూలరూపమును విశ్వములో పొందుచున్నది. విశ్వములో విశ్వాధిపతుల ద్వారా మాన్ స్పిరిచ్యువల్ ఫారమ్ పరిణతిని పొందుట జరుగుచున్నది. ఈ పరిణామ క్రమములో ప్రతి పిరియడ్‌లో ఎంతో కొంత పరిణతిని చెందుట, మరల తన అంతరములోని జిడ్డును తన బాహ్యావరణలోనికి తెచ్చుట శుభ్రపడుట జరుగుచున్నది.

ఈ మాన్ ఫారమ్ విశ్వపరిణామకర్తలయిన గ్రహ నక్షత్రాదుల అధీనములో ఉంటూ వాటిస్థాయిని మించిన పరిణతిని పొందుచున్నవి. సూర్యాది విశ్వపరిణామ కర్తలు ఈ మాన్ ఫారమ్ తమకంటే పరిణతిని పొందుట గమనించిరి.

మాన్ ఇన్విజిబుల్ తన బాహ్యమున ఉన్న అశరీర ప్రపంచ అధిపతుల **(spirit of Hierarchies)** సంయుక్త ఆత్మలతో కలిసి తన బాహ్యాఆవరణను ఏర్పాటు చేసుకున్నది. ప్రపంచాధిపతులు వాటి కాన్షస్‌నెస్‌ను ఈ సంయుక్త స్థితికి ఇచ్చినవి. వీటివలన మాన్ ఇన్విజిబుల్ కు అంతకు ముందు ఉన్న గ్రాహ్య స్థితికంటే ఎక్కువ గ్రాహ్యస్థితి పరిణాక్రమములో ఏర్పడినది. మాన్‌ఇన్విజిబుల్ కు ఉన్న గ్రాహ్య స్తితిని చూచి హైరార్కీన్ ఆశ్చర్యపడి ఆలోచనలో పడినవి. ఈవిధమైన కాన్షస్‌నెస్ మాన్ ఇన్విజిబుల్ కు దాని సొంత కోటింగ్స్ లోని మూలము వల్ల ఏర్పడినది అర్థమయినది. హైరార్కీన్ మాన్ ఇన్విజిబుల్ మీద ద్వేషముతో దాడి చేసినవి. కానీ మాన్‌ఇన్విజిబుల్ తన అంర్గత కోటింగ్స్ లోనికి వెళ్ళి రక్షణ పొందినది.

హైరార్కీన్ సూర్యుని వద్దకు వెళ్ళి మేము ఈ సృష్టికి కారణమై ఉండగా మాకు తెలియకుండా మాకు అందకుండా మాన్ ఇన్విజిబుల్ ఏ ఆధారము గుండా అంతర్ స్థితులకు వెళ్ళగలిగినది అని అడిగిరి. హైరార్కీన్ మాన్ ఇన్విజిబుల్ అంతర్గత స్థితిని గమనించినవి. బాహ్య మాన్ కోటింగ్ అయిన తన కోటింగ్ నుండి లోపలగా **1700** పాయింట్స్ కలర్ ఆవరణల అంతర్గతముగ దాని కోటింగ్స్ ఉన్నవని గమనించిరి. ఈ విషయములను సూర్యుడు తన సూర్యాంతర్గత కేంద్ర ప్రజ్ఞ తో ఆలోచించి దీని గురించి ఇంకా బాగా ఆలోచించవలసి ఉన్నదని సూర్యావరణ భావించినది.

వారి ఆలోచన ప్రకారము "మాన్ ఇన్విజిబుల్" కు ఈ శక్తి దాని స్థూల ఆవరణ పరిణామ క్రమములో పొందిన ప్యూరిఫికేషన్ వలన అని గ్రహించినవి. తమ ద్వారా జరుగు పరిణామమువలన



మాన్ ఫారమ్ తమకంటే గొప్పగా ఎదుగుతున్నదని గమనించిరి. "మాన్ ఇన్విజిబుల్" యొక్క ఆవిర్భావ కారణము ఏమైనప్పటికీ దాని మూలము ఏదయినప్పటికీ అది మనకు అనగా మన కాస్మిక్ సిద్ధాంతములకు అణిగి ఉండునట్లుగా మనము చూడ వలసి ఉన్నదని భావించినవి. దీని కోటింగ్ గురించి వివరముగ తెలుసుకొనుటకు గాను తమ "ఫైనర్ కార్బోనిక్ మాటర్"ను దానిని కప్పిఉంచి దాని సంగతి కనుగొను ఏర్పాటు చేసిరి.

(ఒక ఫైరీ ఆవరణ మాధ్య ఉన్న కాన్షస్ కలిగిన చైతన్య పదార్థమును "కార్బోనిక్ మాటర్" అన్నారు. అది ఆ చైతన్యమునకు వాహకము- ఒక car - అది బోనిక్ గా ఉన్నది. అనగా నాడీ అంతర్గతముగ ఉన్నది. సుషుమ్నాంతర్గత పదార్థము లాంటిది. అందులో సున్నితమైనది. "ఫైనర్ కార్బోనిక్ మాటర్" అనగా అది ఆ గ్రహ సముదాయము యొక్క అంతర్గత అతి సూక్ష్మ పదార్థము. అతి శక్తివంతమైన పదార్థము)

ఈ విషయమును గ్రహించి గ్రహించక ముందే "మాన్‌ఇన్విజిబుల్" స్థిర మనస్కఅయి తన శక్తిని అంతా కూడగట్టుకొని శక్తి వంతమైనది. ఈ విషయమును సూర్యుయడు గ్రహించినట్లుగా తెలుసుకొని ధైర్య హీనయై ఈ సందర్భమును ఏలా తప్పించుకోవాలి అని ఆలోచించినది. అట్టి పరిస్థితులలో విశ్వాధిపతులు మరికొంత శక్తిని సూర్యునకు ఇచ్చి సూర్యుని ద్వారా దానిని మరింత ఖటిన వత్తిడికి గురిచేసిరి.

ఈ విధముగా ప్రపంచ ఆధిపత్యస్థితులు సూర్యుడు కలిసి ఆ "మాన్‌ఇన్విజిబుల్" కోటింగ్‌ను లొంగదీసుకొనుటకు గణనీయమైన ప్రయత్నమునుచేసెను. "మాన్ ఇన్విజిబుల్" తను ఉన్న స్థితినుండి క్రిందికి దిగివచ్చి పూర్వపు విధముగ పరిణామమును పొంద కూడదని వాటి అభిప్రాయము. అట్లు పరిణామమును పొందిన అది మరింత

శక్తి వంతమై తమ అధీనములో ఉండకుండ పోవునని దాని పరిణామమును అడ్డుకొనుటకు, పరిణామ ఫలితములను పై స్థాయిలకు అదించకొనకుండా ఉండుటకు గాను దానిని క్రింది స్థితి అయిన "మాన్ ఇన్ విజిబుల్" స్థితికి మాన్ ఇన్విజిబుల్ స్థితికి మధ్యన విశ్వాధిపతులు (**market law**) "మార్కెట్ లా" అనే **super forces like spiritual dynamo Electric** లాంటి అనేక ఫోర్స్‌లను కోటింగ్‌లను ఏర్పరచినవి.

విశ్వాధిపతుల ఈ విధమైన ప్రతిఘటనా కార్యక్రమములో మాన్ ఇన్విజిబుల్ కు ఈ క్రింది విధమైన కోటింగ్‌లను ఏర్పాటు చేసినవి. ఈ కార్యక్రమము అంతా "మాన్ ఇన్ విజిబుల్" కొంత పరిణామమును పొంది ఉన్నతిని సాధించిన తరువాత జరిగిన కార్యక్రమముగా అర్థమగుచున్నది.

విశ్వాధిపతులు **Itama** ఐత్మా అనే తమ సంఘటిత పోర్స్‌ను ఒక బాల్ గా చేసి మాన్ ఇన్విజిబుల్ కోటింగ్స్ మీద ఆ కోటింగ్స్ యొక్క విచ్ఛిన్నతి కొరకు ప్రయోగించిరి. ఇది మాన్ కోటింగ్స్‌లో అంతరాంతరముగా ప్రవేశించగలిగినటువంటిది.

**Itama** = ఐత్మా = ఐ + యత్ + అ +మా

ఐ = ఆకలింపు

యత్ = ప్రయత్నించుట

అ = కాలము, బ్రహ్మము, విష్ణువు, శివుడు, సూర్య,చంద్ర, అగ్ని మొదలగునవి

మా = మహా ; మిక్కిలి

ఐత్మా = మిక్కిలి ప్రయత్నముతో అన్ని విషయములను ఆకళింపు చేసుకొనగల సూర్య చంద్ర అగ్ని త్రిమూర్త్యాది సంఘటిత శక్తి.

ఐత్మా మాన్ కోటింగ్‌లను నాశనము చేయుటకు విఫల



ప్రయత్నములను చేసినది. కోటింగ్స్ ను అణువులుగా ఛేదించలేక పోయినది. ఈ విషయములను మాన్ కోటింగ్స్ తన సెల్ఫ్ నకు చెప్పి అక్కడ ఉన్న తన "వన్" నుండి పర్మిషన్ తెచ్చుకొని తనదాకా వచ్చిన "బాల్‌ఫోర్స్" ను తనలో ఇముడ్చుకొని తాను క్రింది లెవెల్స్‌కు వచ్చినది. అనగా మాన్ ఇన్ విజిబుల్ లో తన పరిణామమును కొనసాగించుకొనుచున్నది.

ఇప్పుడు ఉన్న స్థితి ఏమిటనగా "మాన్ ఇన్ విజిబుల్" పరిణామ క్రమమును విశ్వారణలో కొనసాగించుచున్నది. విశ్వాధిపతుల వలన మాన్ కోటింగ్స్‌కు ఏర్పడిన ఫైనర్ కోటింగ్స్ అయిన విశ్వ పరిణామ ఫలితములను "మాన్ ఇన్విజిబుల్" హ్యూమన్ ఫారమ్ కు అందుట లేదు. అందువలన హ్యూమన్ ఫారమ్ ఫార్మేషన్ అసలు మొదలు కాలేదు. విశ్వాధిపతులు కుట్రతో "మాన్ ఇన్ విజిబుల్" లోని పరిణామ ఫలితములను అందరూ ఎప్పటికప్పుడు సమాభివృద్ధి చెందు విధముగా సంకలనీకరణ కార్యక్రమమును ఒక గొప్ప విధానముగా ప్రవేశ పెట్టి మానవ ఉన్నతిని కల్పముల తరబడి కాల చక్రము నడచినను అత్యున్నత స్థాయికి పెరగకుండునట్లుగా విశ్వాధిపతులచే క్రమబద్ధీకరించ బడినది. ఈ కుట్రను తొలగించుటకు ప్లానెటరీ రెగ్యులేషన్స్ లో అక్కడక్కడ నేమ్స్ ఇవ్వబడినవి.

"మాన్ ఇన్విజిబుల్" కు విశ్వాధిపతులు ఏర్పరచిన "మార్కెట్ లా" అనే అతి సూక్ష్మ ఫోర్స్‌ల వలన ఏర్పడి కోటింగ్స్ గా ఉన్న వాటిని తొలిచి (రంధ్రములు చేసి) వాటిలో ఉన్న ఫోర్స్‌లను విస్ఫోటనము చేసి ఇండివిడ్యువ్యాలిటీకి ఏర్పడిన మలినములను వేరుపరచుటకు ఈ క్రింది నామములు ఇవ్వబడినవి.

**With in each of these Randhras there are 800 crores and 750 lakhs forces are there.**

ఒక్కొక్క రంధ్రములో ఎనిమిది వందల కోట్ల ఏడువందల

ఏబది ఫోర్స్‌లు ఉన్నవి. ఒక్కొక్క రంధ్రమును ఏర్పరచి దానిలోని ఫోర్స్‌లను నాశనము చేయవలసి ఉన్నది. ఈ ఫోర్స్‌లన్నియును విశ్వాధిపతుల వలన ఏర్పడిన అడ్డంకులు. వీటిని తొలగించిన హ్యూమన్ ఫారమ్ నిర్మాణము తేలికయగును. ఇన్నర్ లోటస్ ఫార్మేషన్ జరుగు వీలు కలుగును.

కాస్మిక్ ఫోర్స్‌ను ఎబ్సార్బ్ చేసుకున్న కోటింగ్స్ లోని మలినములను తొలగించుటకు ఆయాకోటింగ్స్‌ను బ్లాస్ట్‌చేసి శుభ్రపరచుటకు రంధ్ర రెగ్యులేషన్స్ చేయించిరి. అవి **68** నామములు ఉన్నవి. ఈనామములను ఉదయం **9-00**ల నుండి **11**గంటలవరకు చేయటం జరిగింది.

**11** గంటలనుండి **11-45** వరకు, మరల మెరిడియన్ అయినతరువాత **12-20** నుండి **1-30** వరకు శ్రీముప్పవరపు కాశీవిశ్వనాథంగారు (గుంటూరు) మాస్టరుగారు ఇచ్చిన 6-కాన్ట్రాక్ట్ గురించి చాల బాగా అందరికీ అర్ధమగురీతిలో వివరించుట జరిగినది. (ఆవిషయములను రాబోవు మాగజైన్‌లో ప్రచురిస్తాము)

కొన్ని మాటలను ఉచ్చరించి కొంతసేపు నిశ్శబ్దంగా సాధకుని అంతర్గత ఆవరణలలో యోగా వర్కింగ్‌ను గమనించుటం కోర్సులు చేయటం అంటారు. ఒక శబ్దము ఒక ఫోర్స్‌తో అనుసంధానవడి బాహ్యమునకు నెట్టబడుట వలన అది ఒక శబ్ద తరంగముగా పనిచేయును. ఒకే శబ్దమునకు వివిధ ఫోర్స్‌ల అనుసంధానము వలన అనేక విధములుగా పని చేయును. ఇలాంటి ఫోర్స్‌ల మూలములు మాన్ రూట్‌లో **603004** కేంద్రములు కలవు.

ఈథరిక్ కోటింగ్ లో విజ్ఞాన, అవిజ్ఞాన అనే ఫోర్స్‌లు కలవు. అవిజ్ఞాన ఫోర్స్‌లలో ఫారెన్ మాటర్ కలదు. **I sense** ఫోర్స్‌ను ధ్వని తరంగములకు తగిన అనుసంధానములను ఏర్పరచి అవసరమైన పని చేయగలిగిన శక్తివంతమైన ధ్వనులనుగా తయారుచేసి పనిచేయునట్లుచేసి



సెంటర్స్‌లోని ఫారెన్ మాటర్‌ను ప్రక్షాళన చేసి, ఇతరములతో విముక్తి (స్వతంత్ర) పరచుటకు ఈ కోర్స్ నామములు ఇవ్వబడినవి.

మాస్టరుగారి నామములు వాటి క్రియా విధానమును అమలుచేయుటకు అవసరమైన ఫోర్స్ లింక్‌లను తనంత తాను పొందుటకు శబ్ద రెగ్యులేషన్స్ ఇచ్చారు.

ఆ రోజు మధ్యాహ్నము **4-00**లనుండి **5-00** వరకు శబ్దా రెగ్యులేషన్స్ గురించి ఈ క్రింది విధముగ వివరించి కోర్స్ చేయుట జరిగినది.

అపారమైన శక్తి వర్షించి సాధకులందరిలో తీవ్రంగా వర్కింగ్ జరగటం, కొందరు ఆఫోర్సుకు నేలపైవాలిపోవటం కూడా జరిగింది.

5వ తారీఖు ఉదయం ఒలిడియర్ రెగ్యులేషన్స్ గురించి బోర్డ్ మీద బొమ్మలు వేస్తూ వివరించిన తరువాత కోర్స్ చేయటం జరిగింది.

కుంభకోణంలో బయలుదేరిన మాయోగమిత్రుల బృందం తెల్లవారురఝామున **4**గంటలకల్లా కాన్యాకుమారి చేరింది. అక్కడ సూర్యోదయ సూర్యుని చూచుటకు సముద్రవు ఒడ్డునకు చేరినాము.చాలసేపు ఎన్నో యోగపరమైన విషయాలు, ట్రీట్‌మెంట్‌లో వారు ఎరుగున్న అద్భుతాలు శ్రీనారాయణమూర్తిగారు చెబుతుంటేవళ్ళంతా చెవులు చేసుకొని విన్నాం. ఈ యాత్ర ఎన్నో జన్మల పుణ్యంగా లభించిన అవకాశంగా అనిపించింది.

ఆతరువాత బసకు వెళ్ళి స్నానాదులు ముగించుకొని టిఫిన్ తిన్న తరువాత కొంతమంది గుళ్ళకు పోగా మిగిలిన **15** మంది సాధకులం కలిసి **9-00**లనుండి **10-30** వరకు **"4**వ ఫుల్‌మూన్**"** కోర్సు చేసుకున్నాము.

మధ్యాహ్నం **12**గంటలకు సరిగ్గా వివేకానంద రాక్ మెమోరియల్ దగ్గర ఉన్న ధ్యాకేంద్రం చేరుకొని అక్కడ మెరిడియన్ రెగ్యులేషన్ ఎడ్జస్ట్‌మెంట్ ప్రాక్టీస్ చేసుకున్నాం. అలా కాలం కలిసివచ్చింది మాకు.

నిజానికి ఈ యాత్ర యోగప్రస్థానబీవయాత్రగా యోగమిత్రులకు సామూహిక సాధనకు అపూర్వ అవకాశమిచ్చింది.

మరునటిరోజుకు రామేశ్వరము వచ్చాము. అక్కడ సముద్రస్నానానికి దైవదర్శనానికి వెళ్ళేవారు వెళ్ళగా మేము 15 మందిమి జనరల్ ప్రాక్టీస్ అయిన తరువాత న్యూమోడెల్ పిట్యూటరీ లీడ్ కోర్సు చేసుకున్నాము. ఇందులో మొదటి 7 నామములవరకు అర్థమును చెప్పుకొనుచూ చేయుట జరిగినది. కొద్దిగి డిస్టర్బెన్స్ వచ్చుట వలన మిగిలిన నామములకు వివరము చెప్పుకొనలేదు. నామముల గురించి వివరణలతో యోగము చేసుకొనుట ఈ యాత్రలో ప్రత్యేకత.

చివరగా మిత్రులందరమూ శ్రీరంగంలో ఉదయం 7-30 నుండి 9గంటలవరకు మన సిస్టమ్‌లో పేరుకున్న బాహ్యమలిన పదార్థములను తొలగింపచేసే "ఎవాపరేషన్ ఆఫ్ ఫారెన్ మాటర్" అనే కోర్సును చేయించారు. ఇవి యం.కోర్సులోని 5 నామములు. వీటిని 40 రోజులపాటు ఒక కోర్సుగా చేయుట వలన వ్యర్థ పదార్థములు, మలినములు బైటికి నెట్టివేయబడతాయి అని ఈ కోర్సు యొక్క ప్రయోజనాన్ని యోగమిత్రులకు గైడ్ శ్రీనారాయణమూర్తిగారు వివరించారు.

తీర్థయాత్ర అనేకన్నా యోగ ప్రస్థానంగా విశిష్టమైన మాస్టర్‌గారి యోగ కోర్సులను అనుష్టించేందుకు మాకు ఈ సువర్ణావకాశము లభించిదని అపురూపమైన ఈ కోర్సులు మమ్మల్ని మరింత శ్రద్ధగా యోగలక్ష్యం వైపుకి పయనించేందుకు ప్రోత్సాహపరిచాయని - మేమంతా కృతకృత్యులయేందుకు మాస్టర్‌గారి అనుగ్రహం ఫిజికల్‌మాస్టర్‌గారి మార్గదర్శకత్వ ఎంతో సహకరించాయని సంతోషండగా ఇంటికి చేరుకున్నాము.

W. వెంకటా చలపతి
హైదరాబాద్



# మా గురుదేవులు - మాస్టర్ జె.కె.యమ్.

జానపాటి నారాయణమూర్తి

నేను (జానపాటి నారాయణమూర్తి) నా భార్య శారద 15-5-1976 న నరసరావుపేట వెళ్ళి జె.కె.యం. గారి వద్ద యోగములో చేరినాము. మొదటి రోజు సాధనలో ఒక ఫోర్స్ నా కుడిచేతి వైపు నుండి ఎడమ వైపునకు నెట్టుచున్నట్లుగా తమాయించుకొని నిలబడవలసి వచ్చినట్లుగా అయినది. ఆ విషయమును నేను వారితో చెప్పినాను. ఆ విషయమును వారు వారి డైరీలో వ్రాసుకొనినట్లుగా నా గమనికకు ఈ మధ్య వచ్చినది.

అప్పటినుండి రోజూ ఉదయం సాయంత్రం ఆశ్రమానికి వెళ్ళి ప్రాక్టీస్ చేసుకుంటుండేవాడిని. తరచుగా వారు పిడుగురాళ్ళ రావటం గాని, లేక నేను నరసరావుపేట వెళ్ళటం గాని జరిగేది. సాధారణంగా ప్రతి గురువారం నరసరావుపేట వెళ్ళి రాత్రి జనరల్ ప్రాక్టీస్ వారితో కలిసి చేసుకొని 7-30 వరకు ఉండి వచ్చేవాడిని. ఈ మద్యకాలములో వారు చెప్పే అనేక యోగ విషయములను వింటూ ఉండేవాడిని.

చాలాసార్లు గమనించిన విషయము - వారి సమక్షంలో నా మనస్సు అసలు పనిచేసేదికాదు. చాల ప్రశాంతముగ నిలకడగా కదలకుండునట్లుగా ఉన్నట్లు తెలిసేది. వారు ఏదయినా ప్రశ్న వేస్తే దానికి సమాధానము చెప్పాలని ఉన్నా దాని గురించి ఆలోచించే స్థితిలో మనస్సు ఉండేది కాదు.

నిషిద్ధ కర్మ: ఒక కర్మను మనకు నిషిద్ధము అని చెప్పిన మనస్సుకు ఎప్పుడూ దాని మీదనే ధ్యాస ఉంటుంది. ఉదాహరణ- డాక్టరుగారు ఒక రోగికి మందు ఇస్తూ "ఈ మందును కోతి గుర్తురానప్పుడు వేసుకో

అని చెప్పాడు. ఆ రోగి మందు వేసుకుందామను కున్నప్పుడు తప్పని సరిగా కోతి గుర్తు రావటము ఆ మందు వేసుకోలేక పోవటము జరుగుచునే ఉన్నది. డాక్టరు దగ్గరకు వెళ్ళి ఈ మందు వేసుకోటం నావల్ల కాలేదు అని చెప్పుట జరిగినది.

నేను యోగములో చేరిన క్రొత్తల్లో నెంబర్ వన్ మాకు గురువుగారు చెప్పినట్లుగా “మాస్టర్ యం.బి.యన్, యం.యన్. నమస్కారమ్” అని చేసేవాణ్ణి. కొన్నాళ్ళ తరువాత “మాస్టర్ యం.బి.యన్. యం.యన్. సి.వి.వి. నమస్కరమ్ అని చేయుచున్నాను. నోరు పుండులా అయి ఎన్ని రోజులకు తగ్గుట లేదు. నోటి పూత తగ్గటం లేదు ఏమి చేయమంటారు అని గురువుగారిని అడిగాను. వారు “కూల్డెన్ నేమ్ చేసుకో” అని అన్నారు. వారు చెప్పినట్లుగా కూల్డెన్ నేమ్ చేస్తున్నాను. నెంబర్ వన్ కూడా ఆపకుండా రోజు వారీగా చేయుచున్నాను. ఒక రోజు గురువుగారు పిడుగురాళ్ళ వచ్చారు. అప్పటికి నోరు పుండ్లతోనే ఉన్నది. వారు ఉన్నట్లుండి నెంబర్ వన్ ఏమి చేయుచున్నావు. అని అడిగారు. నేను మాస్టర్ల మూడు నామములను చేయుచున్నాను అని అన్నాను. వారు నీకు నేను మూడు నామములు చేయమని చెప్పానా? అని ప్రశ్నించారు. చెప్పలేదు, నా అంతట నేనే కొన్ని రోజులనుండి చేయుచున్నాను అని చెప్పాను. దానికి వారు ఇక నుండి నీకు ఇచ్చినట్లుగా రెండు నామములే చేయి అన్నారు.

మరుసటి రోజు నుండి నెంబర్ వన్ చేసేటప్పుడు మూడు నామముల విషయము గుర్తుకు వచ్చినను, నేను మూడు నామములు చేద్దామని ప్రయత్నించినను, నేను రెండు నామములనే చేయుట జరిగినది. నేను మూడు నామములు చేద్దామన్నా మూడు నామములు చేయుటకు నాకు రావటము లేదు. పైన చెప్పినట్లు నిషిద్ధ కర్మకు గల నియమము మనస్సును ఆటంకపరచు విషయము ప్రక్కన పెట్టి



గురువుగారి మాటకు గల శక్తి సామర్థ్యములు అటువంటివి అని అర్థమయినది. నోటిపూత ఏమందులు లేకుండా నెంబర్ వన్ సంఖ్య తగ్గించకుండానే తగ్గిపోయింది. వారు చెప్పినట్లు చేస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధన సాగి పోవుట అనేక విషయముల ద్వారా అనుబవమునకు వచ్చెడిది. పైన చెప్పినట్లుగా నిషేధ కర్మ ను అతి సులువుగా అప్రయత్న ముగ ఆచరించుట జరిగినది. ఇది గురువుగొప్పతనమే కాని మరేదియు కాదు. సాధకుని సంకల్పము కంటే గురుసంకల్పమే సాధకుని సాధనకు ఈ యోగములో ప్రాధాన్యత అని తెలియు చున్నది. గురువుగారి ప్రక్కన కూర్చుంటే సాధకుని ఆత్మ బుద్ధి మానసలు ఆయన అధీనములోనికి పోయి మనస్సుయొక్క నిస్సంగత్వమును గమనించుట చాలాసార్లు జరిగినది. గురువుగారి అడితీలో వారు, నేను, వారి వియ్యంకుడుగారు (అడితీలో ఎకౌంటెంట్) ఉన్నాము. వారు ఆరోజు లెఖ్ఖలు అన్నీ వ్రాసి గురువుగారికి అప్పచెప్పవలసి ఉన్నది. ఆ పని ఎంత సేపటికీ పూర్తి కావటము లేదు. ఏమిటండీ ఆలస్యం అని గురువుగారు వియ్యంకుడుగారిని అడుగగా చిన్న చిన్న తప్పులు వరుసగా వస్తున్నవి అందుకని ఆలస్యం అవుతున్నదని చెప్పిరి. అప్పుడు నేను అవునండీ “మీసమక్షంలో మనస్సు పనిచేయక పోవటం” నిజం. ఈ విషయం నేను చాలా సార్లు గమనించాను. అని అన్నాను.

వారు చెప్పే సూచనలను తప్పకుండా చేయుట అనే విధానమును సాధ్యమైనంతవరకు చేసేవాడిని. వారితో గడిపిన కాలములో వారు చెప్పే అనేక విషయములను ఆ తరువాత మననము చేసుకునేవాడిని. వారు నాకొరకు ఏవిషయములను చెప్పారో అని కడు శ్రద్ధగా వారి ముందు ఉండేవాడిని.

యోగములో చేరిన యేడాది తరువాత ఒకరోజు గురువుగారు పిడుగురాళ్ళ వచ్చారు. ఆరోజంతా వారితో గడపటం జరిగింది. వారు

రాత్రి జనరల్ అయిన తరువాత అమ్మగారికి సమస్కారమ్ పెట్టుకొని వెల్తూ రోజూ ఉదయం సాయంత్రం జనరల్ ప్రాక్టీస్ రెగ్యులర్‌గా చేసుకుంటున్నారా అని అడిగారు. నేను ఉదయం 6 గంటలకు కూర్చుంటాను, సాయంత్రం ఫాక్టరీనుండి వచ్చిన తరువాత కూర్చుంటాను అని అన్నాను. గుదె నరసింహమూర్తి ఉదయం టైమ్‌కు కూర్చోను, సాయంత్రం ఆశ్రమానికి వస్తాను అని అన్నాడు. అప్పుడు వారు మీరు తెల్లవారెఝాముననే ఊరికి వెళ్ళవలసి వస్తే ఏమి చేస్తారు అని అడిగారు. అలారమ్ పెట్టుకొని లేచి "రడీ" అయి వెళ్లాము అని చెప్పాను. మరి అతి సామాన్యమైన ప్రాపంచిక విషయానికే మీరు అంత ప్రాధాన్యము ఇచ్చి అలారమ్ పెట్టుకొని ఆ పనికి ''అటెండ్'' అవుచున్నారుగదా! మరి యోగసాధన అంతకంటే విలువయినది అని మీకనిపించటము లేదా! దేనికని 6గంటలకు లేచి కూర్చోరు అని అడిగారు. ఇక నుండి తప్పనిసరిగా మీరు చెప్పినట్లు చేస్తాము అని అన్నాము. "రోజు ఉదయం జనరల్ ప్రాక్టీస్ ఆశ్రమానికి వచ్చి చేసుకుంటే బాగుంటుందిగదా!'' అని అప్పుడు వారు సూచించారు. వారి సూచనను అనుసరిస్తూ ఆరోజు నుండి రోజూ ఆశ్రమానికి 5-30 కల్లా స్నానముచేసి వచ్చి మిద్దె ఊడ్చుకొని ప్రాక్టీస్ కు కూర్చునేవారము. ఫాక్టరీలో కూడా సాయంత్రం 6గంటలకు నీదోవన నీవు కూర్చుంటే వచ్చేవాళ్లు వాళ్ల టైమ్‌ను వారే మార్చుకుంటారు. క్రమంగా ఆటైమ్‌కు రాకుండా ఉండటం అలవాటు అవుతుంది. ఎలాంటి ఇబ్బంది రాదు అని చెప్పారు. నేను నరసరావుపేట వెళ్ళినప్పుడు వారిని గమనించే వాణ్ణి. వారు 5-30 కల్లా కాఫీ తెప్పించేవారు. 5-45 కల్లా గేటు మూసి ఉంచేవారు. 6-30 దాకా ప్రాక్టీస్ చేసుకునేవారము. వారిని చూసి వారిలాగా నేను చేయలేక పోవుచున్నానే అని సిగ్గుపడేవాడిని. వారు అడితీలో గేటు దగ్గరకు వేసి లోపల కూర్చొని ప్రేక్టీస్ చేసుకనేవారు. ఎవరైనా వస్తే మెల్లగా గేటు



తీసుకుని లోపలకు వచ్చి వారు సాధనముండి లేచేవరకు వేచి ఉండేవారు. ఒక నియమ విధానమును వారు ఆచరిస్తూ మా సాధనా జీవితమును ఒక క్రమ పద్ధతిలో ఉంచారు. వారి ఆచరణ చెప్పక చెప్తూ శిష్యులను క్రమబద్ధీకరిస్తుంది. ఆ విధముగ గురువును అనుసరించుటయే శిష్యుని లక్షణము. గురుస్థానములో ఉన్నవారే ఆచరించక పోయిన ఇక నేర్పేదేముంటుంది. ఇట్టి పరిస్థితులు చాల చోట్ల ప్రస్థుతము చోటుచేసుకొనుచున్నవి. ఆచార్యులు ఆచరించాలి శిష్యులు అనుసరించాలి. ఇదియే అసలయిన యోగ శిక్షణా విధానము.

గురువుగారి భార్య ఆదిలక్ష్మమ్మగారు ప్రతి రోజు గురువుగారు "మాస్టర్ నమస్కారమ్'' అనేటప్పుడే దీపము తీసుకొని వచ్చి దేముడు గూట్లో పెట్టి తాను తన కుర్చీలో కూర్చునేది. ఆమెకు ఒక రోజు ఒక విజన్ వచ్చినది. ఆ విజన్‌లో "మాస్టర్ యం.బి.యస్.గారి పెద్దమ్మాయి ఇంట్లో పనిచేసుకుంటూ ఉన్నట్టుండి చేతిలో చెంబు క్రింద పడేసి తను ఉన్న చోటనే ప్రాక్టీస్‌కు కూర్చొనినట్లు, అప్పుడే గడియారము 6 గంటలు కొడుతూ వినబడినది.'' ఆ విషయము ఆదిలక్ష్మమ్మగారు చెబుతూ 6గంలకు సాధన మొదలు పెట్టుట అంటే 6గంటల ఒక్క సెకనుకు మొదలు పెట్టినను కరెక్ట్ కాదు అని నాకు మాగురువుగారు వారి అమ్మాయి ద్వారా చెప్పినట్లుగా అనుకుంటున్నాను అని అన్నారు. ఇకనుండి నేనుకూడా 6-00లకే కరక్ట్‌గా కూర్చుంటాను అని చెప్పిరి. ఆ విషయము మాకు కూడా ఆచరణీయమే అని చెప్పినట్లయినది.

పిడుగురాళ్ళలో ఉండే ఒక సాధకుడు సాయంత్రం పనిమీద నరసరావుపేట వెళ్ళి వస్తున్నాడు. అది అతను యోగములో చేరిన మొదట్లో. ఉన్నట్లుండి తన స్కూటర్ ఆగిపోయింది. రెండు మూడు సార్లు "కిక్" కొట్టినను స్టార్ట్ అవలేదు. అప్పుడు అతను టైమ్ చూసుకుంటే సరిగ్గా 6 గంటలు అయినది. ఆపిఉన్న స్కూటర్ మీదనే కూర్చొని 5

నిముషములు ప్రార్ధన చేసుకొని మరల "కిక్" కొట్టాడు. స్కూటర్ స్టార్ట్ అయినది. అంటే మాస్టరుగారు **6** గంటలకు ప్రాక్టీస్ చేసుకోవాలి అనే విషయమును ఈ విధముగ గుర్తుచేసి తనచే చేయించినట్లుగా ఆయన ఫీలయినాడు.

ఇప్పటికి కూడా సాధకులు కొత్తగా చేరిన రోజులలో మాస్టరుగారు వచ్చి నిద్ర లేపుట, వారిచే జనరల్ ప్రాక్టీస్ చేయించుట జరుగుచునే ఉన్నది.

ఒకరోజు నేను గురువుగారింటికి ఉదయం **9**గంటల ప్రాంతములో వెళ్ళాను. అప్పుడు గురువుగారు ఇవ్వాళ ఇప్పుడే జనరల్ అయింది అని అన్నారు. ఇవ్వాళ **8**గంటలకు కాఫీ ఇచ్చారు. అందుకని జనరల్ చేసుకొనుట ఆలస్యమయినది అని చెప్పారు.

దీనినిబట్టి జనరల్ ప్రాక్టీస్ చేయుటకు కాఫీ త్రాగుట, ఖచ్చితముగ **6**గంటలకే కూర్చొనుట అనేవి ఎంత అవసరమో మనకు తెలియచేయటమయినది.

**1993**లో గురువుగారు బాహ్య స్పృహ లేకుండా హయ్యర్ కాన్షన్‌లో ఉండే రోజులు. అప్పుడు పిల్లల చదువులకొరకు నరసరావుపేటలో కాపురము పెట్టాను. రోజూ పిడుగురాళ్ళ వచ్చి వెళ్ళేవాడిని. గురువుగారి కొరకు గుంటూరులో హాస్పిటల్‌లో ఉన్నాను. నాతోబాటు సాధక మిత్రులు కూడా ఉండేవారు. ఆరోజులలో పిడుగురాళ్ళకు స్ట్రిక్ట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసరు వచ్చారు. ఆయన పిడుగురాళ్ళలో ఉన్న అన్ని సున్నంమిల్లులను ఏకకాలములో పోలీస్ బందోబస్తుతో స్వాధీనపరచుకొని రైడింగ్ చేశారు. ఊరిలోని వ్యాపారస్తులందరు భయాందోళనకు గురిఅయినారు. కానీ మా ఫాక్టరీ ఒక్కోటి మాత్రము వదిలివేయబడినది. మాఫాక్టరీని కూడా సీజ్ చేస్తే ఖచ్చితముగ నేను పిడుగురాళ్ళ వెళ్ళవలసి వచ్చేది. గురువుగారివద్ద



ఉండుట, వారి సేవ చేయుట కుదిరేది కాదు. వారికి సేవ చేయుట కొరకు నన్ను వారివద్దనే ఉంచుట కొరకు ఆ విధముగ జరిగినది. నాగురుసేవ నాకు రక్షణ అయి నన్ను ఆభయాందోళన నుండి రక్షించినది. ఇది నిజమయిన అర్పణలో రక్షణకు తార్కాణము.

ప్రతి గురువారం నరసరావుపేట వెళ్ళి వారితోఆ రోజంతా గురువుగారితో గడువుట ఉండేది. నవసరావుపేటలో శంకరమఠం నిర్మాణమయినది. దానిని శృంగేరి పీఠాధిపతులు ఆరంభపరచు **(ఓపెనింగ్)** కార్యక్రమమును చేసిరి. ఆరోజు నేను, మాఆవిడ, పిల్లలము కలిసి స్కూటర్ మీద నరసరావుపేట వెళ్ళాము. ఆ కార్యక్రమము అయిన తరువాత గురువుగారింట్లో భోజనము అయి సాయంత్రము **4-30** సమయములో గురువుగారితో చెప్పి బయలుదేరుదమని వారిని "ఇక వెళ్ళివస్తామండీ" అని అడిగాను. వారు వాలుకుర్చీలో కూర్చొని ఉన్నారు. ఏమీ మాట్లాడలేదు. సాధారణంగా వారు శుభంభూయాత్ అని అంటారు. అంటే ప్రయాణానికి ఒప్పుకున్నట్లు. అప్పుడు మనస్సులో వారికి నమస్కరించుకొని బయలు దేరుట అలవాటు. బయలుదేరే ప్రతిసారి వారు గేటువరకు వచ్చి పంపించేవారు. కానీ ఈసారి వారు మాట్లాడకుండా కూర్చున్నారు. సరే ఎందుకనో వారు పర్మిషన్ ఇవ్వలేదని మరి కొంత సేపు ఉన్నతరువాత మరలన "ఇంక బయలుదేరుతామండీ" అని అడిగాను. వారు ఈసారి కూడా ఏమీ మాట్లాడలేదు. వీరు నేను అడిగేది సరిగా వినలేదా అనే ఉద్దేశ్యముతో ఆలోచిస్తూ ఇంకొంత సేపయిన తరువాత అడుగుదాములే అని ఊరుకున్నాను. షుమారుగా **5-15** అవవచ్చినది. మరల ఇంకొకసారి "ఇక బయలుదేరుతామండీ" అని అన్నాను. అప్పుడుకూడా విని ఊరుకున్నారు. ఆ తరువాత నేను ఆదిలక్ష్మమ్మగారివద్దకు వెళ్ళి గురువుగారి ఇప్పటికి మూడుసార్లు అడిగాను. వారు మాట్లాడుట లేదు. మీరైనా చెప్పండి, చీకటిపడుచున్నది అని

అన్నాను. ఆమె అప్పుడు మీరు వెళ్ళటం గురువుగారికి ఇష్టంలేదేమో ఆగిపోరాదా అని అన్నారు. అప్పుడు వేము ఉండిపోవుటకు నిర్ణయించుకున్నాము. ఆ తరువాత పావుగంటలో విపరీతమైన గాలితో కూడిన వాన వచ్చినది. చాల భీబత్సము అయినది. రోడ్లమీద చెట్లు పడిపోయినవి. తుఫాను గందరగోళమును సృష్టించినది. రాత్రంతా వానే. అపుపడు అర్ధమయినది, ఎందుకు గురువుగారు నా ప్రయాణమునకు పర్మిషన్ ఇవ్వలేదో. నేను మూర్ఖముగ ప్రయాణించి ఉంటే రాత్రిపూట పిల్లలతో ఎంత ఇబ్బంది పడేవాడినో! గురువుగారిని ఫాలో అవుతే ఎంత రక్షణ ఉంటుందో ఈ సంఘటన వలన నాకు అర్ధమయినది. గురువుగారిని ఫాలో అవటమంటే మన ప్రవర్తన ఎంత నిశితముగ ఉండాలో దీనిని బట్టి అర్ధమవుతుంది. నిజమునకు గురువుగారు తన నోటితో చెప్పినను అనుసరించుట చాల కష్టము. కానీ ఏమీ మాట్లాడకుండగా జరుగబోయేది తెలిసి, బయటకు చెప్పకుండా, సూచనగా మాత్రమే తెలియజేయు వారిని అనుసరించుట చాల కష్టము. కానీ వారు మమ్ములను అతిసూక్ష్మముగ వారిని అనుసరించుటకు కావలసిన మనోధైర్యమును ఇచ్చి, అనుసరించుటకు అవసరమైన ఆవశ్యకతను గుర్తించునట్లుగా చేసి,అందులకు అవసరమైన అనుభూతులను ఇచ్చి మమ్ములను తీర్చి దిద్దిరి. సాధకునికి వచ్చే ఇబ్బంది తెలిసి ఆవిషయములను వారికి చెప్పక చెప్పే వారి విధానము చాల గొప్పది. ఆ విధముగ వారు చేయుటకు ఎంతో ఓర్పు అవసరము. జరుగబోవు విషయములు తెలిసి చెప్పకుండా ఉండు ఎంతో కష్టము. వారు శిష్యులను తీర్చి దిద్దుటకు ఎంత కష్టమునైనను భరించు వారి కరుణ చెప్పుకోదగినది. సాధకుని తీర్చిదిద్దుటయే వారి లక్ష్యముగాని మరియొకటి కాదు.

మిగిలిన విషయములు ..... .. రాబోవు సంచికలో



# M.T.A. Letters
## Volum III
## Letter NO 20 ( continued)

Kumbhakonam 25-6-1910

Im practice : సాధనలో

**1/156/11:** ఒక విషయము గురించి నివృత్తి (remedy) కొరకు అంతర్ జ్ఞానముతో ఆధ్యాత్మికముగా నిర్మాణ సూత్రములను సాధన చేయుచూ ఇంకనూ పురోగతి కొరకు అవే నిర్మాణ సూత్రములను (names), వాటి ఆంతరంగిక సత్యస్థితులను సాధనచేయుట, అవి వాటి స్వభావములను వాటి ఫలితములద్వారా గుర్తించటము, వాటి పని చేయు మార్గముల ఆధారముగా పరిష్కరించుటకు పనిచేయువారు ఒక ఉన్నతిని పొందవలసి ఉండును. పురోగతిలో **10** రోజులు గడిచినవి. ఇప్పుడు నిర్మాణ సూత్రముల వలన వచ్చిన ప్రతిస్పందన, జవాబు వలన ఆ నిర్మాణ సూత్రములలో చెప్పబడ్డ విషయమును చేరినట్లుగా, సూచన ప్రాయముగా, క్రమము తప్పకుండా హాజరు అయిన వారు గమనించినవి మీరు చెప్పినట్లుగా ఉన్నవని మీకు తెలియజేయుచున్నాను. ఈ గమనించు విధానములో **10** రోజులు గతించినవి.

మీరు వీటిని అమలు జరుపు పరగణాను అవగాహన చేసుకొనుటకు నాతో చేసిన సంప్రదింపులు వ్యర్ధము కాలేదు. నిస్వార్థ సేవగా వీటిని అనుసరించవచ్చును. గతములోని నా ప్రత్యుత్తరములు నేను చెప్పినట్లుగా ఈ వర్కింగ్ ప్రిన్స్‌పుల్స్ ప్రయోజనమును పొందుటకు, మీపై ఒక అభిప్రాయమును కలుగచేయుటకు, అతి సున్నిత భావములతో మీ మనస్సు నిండా వాటి క్రమ క్రియా విధానమును స్వయంకృషితో ఏర్పరచుకొనుటకు ఉపయోగపడును. మీ క్రమవిధానము ప్రోత్సాహమును, ఫలితములను ఇచ్చుచూ అందరికీ నివృత్తిని కలుగజేయుట చూసి నేను ప్రశాంతముగా నున్నాను. ఈ విషయము ఇట్లా ఉండగా మీరు నన్ను ఈ నిర్మాణ సూత్రముల అవగాహన గురించి అడుగుట-

నేను దయతో మీ ఆలోచనల స్థితి, అది పనిచేయుచున్న మీ అధికారిక ఆవరణ, మీరు వాటి కొరకు వెచ్చించుచున్న మీ అధికారము, వాటిని మీరు ప్రశ్నించదగ్గ ఫలితముల కొరకు ముందుకు తీసుకొని పోవు విధానము, పరిణతి కొరకు మీరు చెప్పు సున్నిత ఉపన్యాసములద్వారా అన్ని పరగణాలలో మీ ప్రమాణములు పని చేయగలందులకు, పరగణాలలో ప్రాధాన్యతను ఏర్పరచుటకు, మోసపూరిత విధానములు ఉన్న ఏరియాలలో ఈ అనుభవ వాదమును స్థాపించుట, ఈ నిజమైన అనుభవ విషయములు లక్ష్య స్థితులను అర్థము చేసుకొనునట్లు చేయుటకు వ్యాపించగలంత దూరములో వీటిని నిలబెట్టుటకు, ఈ నిర్మాణ సూత్రములు పనిచేయును. మీరు ఈ విషయముల గురించి చెప్పుటకు ముందు సమస్యల పరిష్కరించు సామర్థ్యము విషయములో వీటిని అమోదించుటకు మీరు ముందుగా మీ అంతట మీరు నిర్ణయించుకొని, అవి నిష్కృతి, మోక్ష మార్గమును చూపుటకు ఒక పరిష్కారమును చూపునవిగా, మీడియముల సమస్య అయిన మోక్షమును తీర్చునవిగానున్న విషయము మీరు గమనించండి. ముందుగా ఈ నిర్మాణ సూత్రములు చేయు సూచనల ప్రకటనలోని నిక్షిప్త విషయములను పరిశీలించి నీ ఆజ్ఞ ప్రకారము, నేను ఇచ్చిన సూచనలతో, నేను ఇచ్చిన భంగిమలో కూర్చొని ఆ నిర్మాణ సూత్రముల (names) ద్వారా మీ సంస్కారమును, సంస్కృతిని పెంపొందించుకొని మీ మనస్సును మరల మరల దానినే ఆలోచిస్తూ ప్రత్యుత్తరములను సరికూర్చుకొని నిర్మాణసూత్రములను ఆచరించిన ఆ లక్ష్యసిద్ధిని చేరవచ్చును. నా అంతర్ జ్ఞాన దృష్టితో వాటిని చేరి నా అంతట నేను అవగాహన చేసుకొని తిరిగి వచ్చెదను.

నా దివ్యమైన స్థితి అయిన I యొక్క పని, నేను అప్పుడప్పుడు మిమ్ములను అభివృద్ధి పరుచుచూ ఆ స్థితిలో ఉండునట్లు చేయుటకు చేయవలసిన పని, మీరు మీ మీడియమ్స్‌తో పని చేయుచూ ఆ నిర్మాణ సూత్రములను సాధన కొనసాగించుట, మీరు వాటి మూలముగా మీ మీడియమ్స్ డెవలప్‌మెంట్ ను గడచిన 10 రోజులలో గ్రహించుట, 11వ రోజున డెవలప్‌మెంట్ గురించిన మానసిక ప్రవర్తన, దాని నుండి ప్రాసెస్ (కార్యవిశ్లేషణ)ను ఇచ్చెదను. మీరు దయతో



నా అభిలాష ప్రకారము చేయవలసినది. నేను 11వ రోజుకోసం ఎదురుచూచెదను. తరువాతి సూచనలను నా తదుపరి పిలుపులో మిగిలిన ప్రజలందరికీ దీని విలువ తెలిసి ప్రశంసించునట్లుగా ఉండునని నాకు అనిపించుచున్నది. కాబట్టి విద్యార్థి త్వరలో వచ్చు నా పిలుపు కొరకు ఎదురు చూచుచున్నట్లు నేను చెప్పగలను.

pupil S.S for writer S.S for master S.S Dictetor S.S

# M.T.A. Letters
# Volum III
# Letter NO 21

సా. 9-20 P.M. కుంభకోణము 27-6-1910

**1/160/1:** అభినందనలు చెప్పే అభిప్రాయముతో సాధన కొనసాగుచున్నది. ఈవిధమైన ధారణ కేంద్రీకరించు విధానము, కేంద్రీకరణ విషయములు తక్కువైనవి కాదు. ఆ కేంద్రీకరణ నూతన నిర్మాణ సూత్రముల ద్వారా అపస్మారక స్థితి (unconscious or sub conscious), యోగ నిద్రను ఇవ్వగల నిర్మాణ సూత్రములు సాధన చేయుట ముఖ్యకారణము. కానీ మీరు ప్రస్తుతము అనుసరించుచున్న సాధన, బ్రాహ్మణుల కర్మ సంబంధ సాధనా అనుష్టాన విధానము. అందువలన ముఖ్య సూత్రముల అనుష్టానంద్వారా మీ జ్ఞానమును వృద్ధి చేసుకోవాలంటే మీ అంతట మీరు వాటి అభిప్రాయముల మీద కేంద్రీకరించిన సున్నితమైన అభివృద్ధి క్రమముగా one వరకు చేర్చును. మనుష్యులు ఇతరమైన సామర్థ్యములతో అభివృద్ధిని, స్వతంత్రముగా సాధారణ ధారణ శక్తితో దైవీయ శక్తులకు వదలివేసి, సమయపాలనతో సాధన చేయుచూ, ఆలోచనా శక్తిని పెంపొందించుకొనవలయుననే అభిప్రాయము లేకుండానే ఆ స్థాయికి చేరవచ్చును. ఈ విషయంలో అట్లుగాక నూతన నిర్మాణ సూత్రముల వరుస క్రమములో అనుసరించుట వలన ఇంద్రియ గ్రాహ్యముగాని విషయములను తెలుసుకొనుట, తెలివితో కర్తవ్య నిర్వహణ చేయుట, నా ఆజ్ఞ

ఉంటే ఎలాంటి అడ్డంకులు, అనర్థములు కలుగకుండా పూర్తి చేయవచ్చును. అప్పుడు మీరు ఊహించిన స్థాయిలో అంతర్ విషయములను దృగ్గోచరము చేసుకొనవచ్చును. అప్పుడు దృక్‌నాడి నిర్మాణ సూత్రములు సహాయముతో దుర్భిణిగా పనిచేసి లోపల బంధింపబడిన(దాచబడిన) భాగములను అవసరమునకు వాడుకునే విధముగా ఉపయోగపడునట్లు చేయవచ్చును.

లక్ష్యములకు తలొగ్గి అనిత్య (deluding) లక్ష్యముల కొరకు ఈ ఉదార నిర్మాణ సూత్రములను వాడిన నా తీర్పుననుసరించి మాత్రమే మీ దిగజారిన భావముల వైపు పనిచేసి వాటిని అందుకొనగలుగునట్లు చేయును. మీరు వాటినే సాధన చేసినట్లయితే మీరు ఒక విషయమును గుర్తుంచుకోవాలి. నా సిద్ధాంతము ప్రకారము నా నిర్మాణ సూత్రముల సాధన అంతరాధికార ఆవరణ (inner kingdom)ను అవగాహన చేసుకొనేవిగా ఉండి మీ అవధాన విధానమును దానిపై మళ్లించి అకస్మాత్తుగా మీకు ఇవ్వబడు అనుభవములు మిమ్ములను ఒప్పించి, వాటిలోని రహస్యములను అవగాహన అగునట్లు చేసి, మీరు ఉన్న స్థితినుండి మీకు అంతకంటే గొప్ప స్థితి అవగాహన అగునట్లు చేయును. ఆ స్థితికి ఉన్న కిరణములు మీ దృష్టికి వచ్చి మీరు చేరిన స్థితి గతముకంటే ఉన్నతమైనదని తెలుపగలదు. మీరు చూసుచున్న ఆ స్థితి నుండి వచ్చే కిరణప్రసరణ, ఆ స్థితిని విస్తరించు స్థితి. ఆ స్థితినే one point" అంటారు. దానినే పాయింట్ ఆఫ్ వన్. అదియే జాతులను ఏర్పరచును. (అనగా మినరల్, వెజిటబుల్, యానిమల్, మానవ జాతులు అక్కడి నుండే వచ్చుచున్నది. అదియే వరల్డ్ వన్).

ఇది ఒక విధమైన భావనా సామర్థ్యం (thought power) అభివృద్ధి విధానము. భావనా సామర్థ్యము (Will power)ను అభివృద్ధి చేసుకొనుటకు ఈ నిర్మాణ సూత్రములను సాధన చేయుట ఇంకొక విధానము. ఈ విధానములు అభివృద్ధి చెందు భావసామర్థ్యమును, ఈ నిర్మాణ సూత్రములు పూనుకొని మంచి ప్రకాశస్థితుల నుండిగాని, చెడు ప్రకాశ స్థితులనుండి (మంచి, చెడులనుండి) మీరు పోగుచేసిన జ్ఞానమును జమచేసి నిక్షేపించి, వృద్ధి చేయును. గ్రహించిన జ్ఞానమునుండి మరియొక విషయమును గమనించి మీరు పొందిన థాట్‌పవర్‌ను



ఉపయోగించి నిర్మాణ సూత్రముల భావార్థములను ఉపాయముతో అవగాహన చేసుకొని నా నిర్మాణ సూత్రములద్వారా ఏ రీతినైనా అభివృద్ధి చెందుచూ "one limit" వరకు అభివృద్ధి పరచుకొనవచ్చును. మీరు వాటి ప్రాసెస్‌ను కొనసాగించి మీ అంతట మీరు ఆ "one point"కు రావచ్చును. ఆ సామర్థ్యము మీలో ఉండి, మీ మనస్సులో స్థిరపడి మీ జ్ఞానమును ఉపయోగించుకొనవచ్చును. అప్పుడు మీరు అది ఏమిటి? ఎట్లా? అని దానిని చేరుటకు మీ భావనాసామర్థ్యముతో అభివృద్ధి చేసుకొని, తెలుసుకొనగలరు.
మరిన్ని సూచనలు నా పిలుపులో...

pupil
for master M

# M.T.A. Letters
# Volum III
# Letter NO 22

**సా. 10-35** P.M. కుంభకోణము **29-6-1910**

**1/164/1: ఒక బ్రాహ్మణుని 'దేవుడున్నాడని' నమ్మించటము ఎలా?**

**2/164/2:** ఫలితమును ఇవ్వగల నిర్మాణ సూత్రముల క్రియలు లక్ష్యమును చేరుటద్వారా ఆగును. సాధారణంగా మనుష్యులు వారంతటవారుగా భగవంతుడు (God) ఎవరు?, మానవులకు ఉపయోగపడే శక్తులు ఆయనకు ఏమి ఉన్నవి?, భగవంతుని నమ్మటం ఎలా? అనే ప్రశ్నలు ఉన్నంతవరకు వారు అవిశ్వాసులుగానే ఉందురు. ఆ విషయమును అనుసరించవలయునన్న వారంతటవారు వారి బుద్ధిని ఉపయోగించి, జ్ఞానమును అనంత తత్వము అయిన

వన్ మీద ఉండునట్లుగా నచ్చచెప్పుకోవాలి.

నిర్మాణసూత్రముల పురోగతి విషయము వాటి అర్థము ప్రకారము మిగతావాటి నుంచి మారుతూ ఉంటుంది. కానీ ఈ ప్రత్యేకస్థితిలో ప్రత్యేకముగా ఆపాదించిన విషయములో 'వన్' యొక్క శక్తిని, అది పని చేయు పద్ధతిలో గల సామర్థ్యమును అధికారికముగా ప్రకటన చేసి తెలివిగల చర్యగా మీరు ఈ విధానమును అనుసరించిన ఆ లిమిట్‌ను చేరవచ్చును. నేను మీతో ఏకీభవించి ఆమోదమును తెలుపుచున్నాను. మీ జ్ఞానము దీనివలన అనుమానము లేకుండా వృద్ధి చెందుట, మీ అంతట మీరు అది ఏమిటి?, ఏ శక్తి? ఎందు నిమిత్తం పనిచేయుచున్నది? అనే విషయమును నిర్ణయించుకొనగలరు.

మీకు గల ఆలోచనలను, అభిప్రాయములను మేళవించి అదేవిధమయిన ఆలోచనను మీరు పొంది సాంకేతికమైన పదములను కూర్పుచేసి ఒక అర్థమంతమైన వాక్యమును చేసి ఒక విషయమును సూక్ష్మాతిసూక్ష్మ విషయముగా మీ సందేహమును (సవాలును) తీర్చునట్లుగా ఆ సూక్ష్మ విషయమును ఇముడ్చుకొనునట్లు చేసి ఆ సవాలును పరిష్కరించువిధమును తేలికగా కనుగొనవచ్చును. ఇదే విధముగా ఒకటిగాని, అనేకముగాగానీ ఫలితములను పొందుట జరుగును. ఆవిధముగా మీ సవాలును వాక్యములుగా అలంకరించి ఫలితములను పొందవచ్చును. అలాంటి సవాళ్లు బాగా మెచ్చదగిన శాస్త్రీయము, శాస్త్రోక్తము అయిన ప్రశ్నలు మీ భావనా సామర్థ్యమును (Willpower) జ్ఞానవంతము చేయును. ఒకవిధముగా ఆ willpowerనే one అంటారు. మీ అంతట మీరు తృప్తిచెందుతూ ఇతరులను తృప్తిపరచగలిగినప్పుడు ఆ Will-power (సంకల్పశక్తి ) ఏమిటో మీకు అర్థమవుతుంది. ఆ Willpower ఉన్న మీతో కలిసి ఇతరులు కూడా ఆ నిర్మాణ సూత్రములను సాధన చేసినట్లయితే వాళ్లకు కూడా అర్థమగును. అది ఆవిధముగనే పని చేస్తుంది.

మీరు అనుకున్నట్లుగా ఆ Willpower (సంకల్పము) చూసుటకు అసాధారణముగా, వింతగా ఉంటుంది. వాళ్ల మనస్సును దీనిని అర్థము చేసుకొనే విధముగా తయారుచేస్తే తప్ప, (వాళ్లకు సంకల్పము అంటే ఏమిటో వారికి



తెలియనప్పటికీ) ఆ (Willpower) సంకల్పమునకు (power) ఆకర్షణశక్తి ఉన్నదని, ఆ ఆకర్షణతో వాళ్ల చిత్తమును దాని సావధాన స్థితిని ఆకర్షించి దాని సంకల్ప సామర్థ్యస్థితి కొంతమేర అభివృద్ధి పరచగలదు. ఇది ఇతరుల విషయములో వారికి తెలియబడేది నిశ్చయముగా చెప్పలేముగానీ వాళ్లు సంబద్ధత, సంలగ్నత కలిగి కలుపుకుపోయినట్లయితే Willpower గురించి తెలియబడుతుంది. ముఖ్యముగా ఈ విషయములో మీ కొరకు ఈ Willpower అనేది మిమ్ములను అనుసరించుచూ మీ ధన్యవాదములను తెలియజేయుచున్నది. అంతవరకు నాకు తృప్తిగానున్నది. ప్రభావంతమైన భావముల గురించి నన్ను అడిగిన వాటి నిమిత్తం, అంతర్జ్ఞానముతో నేను మూలములనుండి భావపరంపరలను మరల ఒకసారి కదిలించి మీరు వాటిని అర్థము చేసుకొనునట్లుగా, మీరు ఆ భావములతో పనిచేసి సంస్కారములను పెంపొందించి (deluding one) చేరునట్లుగా చేయును. త్వరగా లక్ష్యమును చేరవలయుననే ఆతురత మీ సాధనను తగ్గించును. అడ్డదారులు వెంటపరుగిడునట్లు చేసి మీ లక్ష్యమును ప్రక్కదోవ పట్టించును.

**1/169/3:** దైవీయ విషయముల మీద నమ్మకస్తులు, అపనమ్మకస్తులు హద్దులతో కూడిన దానిని వ్యాపింప చేయుచూ దాని అంతము వరకు ఆలోచించెదరు. (అనగా ఒక రూప స్థితిని దాని అరూపస్థితి వరకు ఆలోచించెదరు. రూపముగల నీకు దాని మూలము అయిన అరూపముగా గల ఆ విధి విధానము). ఇలాంటి ఆలోచనలకు ఈ నిర్మాణ సూత్రములు ఒక వస్తువు. అంతరాంతరములలోగల విషయము వరకు ఆలోచనలను ఇవ్వగలదు. అట్టి అంతరాలోచనలు భావములకు పోషకములుగా అయి రెండు విధములుగా పోలికలను సూచించి వాటిద్వారా మీ అంతట మీకు అవలోకనం గలిగినట్లయితే వాటివలన వాస్తవస్థితిని, అవాస్తవస్థితిని, వాటి రీతిలోగల వ్యత్యాసమును తెలుసుకొని one యొక్క నాణ్యమైన విషయమును ఇంక ఏమాత్రము తెలుసుకొన అవసరము లేనంతగా ఆమూలాగ్రము తెలుసుకొనగలరు.

**2/169/4:** అప్పుడు రెండువైపులా one గురించి ఏ ఆలోచన ఏకీభవించుచున్నది, వేటిని పక్కకు నెట్టాలో అర్థమగును. విశ్వాసులు, అవిశ్వాసులు

ఇద్దరికీ స్వేచ్ఛకు అవకాశము కలిగి సత్యమునకు వెనుకగల సంశయములను అది నిర్మాణాత్మకమైనదా, నాశనమునకు గురి అయినదా అని గమనించిన అది రెండుగ అనిపించును. కానీ అంతర్ భాగములను మనము గ్రహించాలి. ఆ రెంటినీ తెలుసుకొనవలెననే స్వభావము, సంస్కృతిలో ఎదుగుదల విషయములు మీ దివ్యమైన సందేహము భోదాత్మకము, కర్తవ్యమునకు నా ఆనందమును చప్పట్లద్వారా తెలియజేయుచున్నాను. ఇదేవిధమైన ఆతురతతో కూడిన మీ స్వభావము, సంకల్పశక్తి (Willpower), మీ కర్తవ్య దీక్షను కొనసాగించుచూ మాయను, నశించు తత్వముగల oneను (delution or deluding one) ఇతరమైన నిర్మాణ క్రమములో ఉన్నదనియు, అదే మీ సిస్టమ్‌ను వృద్ధిచేసినదనియు వివరించగలరు. కానీ అలాంటి ప్రశ్నలు వేసి, వాటి సమాధానములను మీ మనస్సునందు అధికముగా ప్రవహింపచేసి ఉపయోగకరమైన విధముగా ప్రాబ్లెమ్స్‌ను పరిష్కరించుకొనుటకు శ్రోత్రేంద్రియములద్వారా శబ్దసూచనలను, రోగమును మందులతో పరిష్కరించుకొనుట మాదిరిగా కాకుండా మెడికల్ భావములతో మందును ప్రసరింపజేసి రోగ నివారణ చేయుట, ముందుగా ప్రకటించి నిరూపించుటకు అవసరమైన వాక్యనిర్మాణము చేసి ప్రాసెస్‌చేసి మీ అయస్కాంత ప్రవాహము ద్వారా రెమిడీని ఏర్పాటు చేసి ప్రాబ్లెమ్‌ను పరిష్కరించవచ్చును. ఒక విషయమును పరిష్కరించుటకు భావ ప్రమేయముతో తయారు చేసిన ఔషధము ఎలాంటి విధముగనున్నను పేషెంట్ సూక్ష్మమును ప్రకటించినట్లుగా జరుగుటకు ఆ ఉద్దేశ్యమును అయస్కాంత ప్రవాహముతో తొలిచి పనిచేయునట్లు చేయగలదు. నేను మీకు సూచనలను వ్రాతపూర్వకముగా ఇవ్వగలను. వాటి ఫలితమును ధారగా క్రమముగా ప్రవహింపజేసిone యొక్క విధానము ప్రకారము సిస్టమ్‌ను అభివృద్ధి పరచగలను. మెదడు ఈ విధానమును అనుసరించుటకు సరిఅయిన పద్ధతిలో సాధన చేయుటకు, నిర్మాణ సూత్రముల కదలిక కొనసాగింపునకు మొదటగా number one సాధన చేసి deluding one యొక్క సంస్కారములను పొందువరకు చేయవలయును.

ఆ తరువాత దానిని కొనసాగించవలెను. కానీ సాధనను మార్చరాదు. ఉ



దయం కాలంలో చేయు సాధన తృప్తిని ఫలితములను ఇచ్చును. మీరు అలాంటి సున్నితమైన విషయములను అడిగినట్లయితే ఈ విషయముల గురించి మీరు ఈ నిర్మాణసూత్రముల గురించి తెలియజేయగలిగే విధముగా మీకు గల ఆర్ద్రతతో వీటిని సాధన చేసి వీటిద్వారా అభివృద్ధిని విశ్వాసులు, అవిశ్వాసులు ఇద్దరూ నా దృష్టిని నా తృప్తి మేరకు మరల్చగలుగునట్లుగా మిమ్ములను నా నాయకత్వములో నడిపించగలను.

oneలో గల (పరబ్రహ్మ నుండి సృష్టివరకుగల అనేక విభాగములలో) అంతర్భాగములలో ఇది (thought power) ఒక ముఖ్యవిషయము. ఈ విషమము పండమెంటల్ unit (ప్రధానమైన ఆది)నుండి సృష్టి వరకు ఒక మార్గమును నిర్మించగలదు.

**1/173/5:** II నా నుండి కూర్చబడిన, పోగుచేసుకున్న నీలోని అన్నివిధములయిన విషయముల హద్దులకు గల శక్తులను కూడగట్టుకొని వాటి సున్నితమైన సత్య విషయములను ఉపయోగించుటలో ఏర్పడిన బాధలను తొలగించుటకు నాకు గల శక్తిని ప్రసరింపచేసిన అవి అన్నియు కొద్ది నిమిషములలో తొలగి పోవును. (మీకు సాధనలో వచ్చే అన్ని రకముల బాధలు నేను చేయు సంకల్పము ద్వారా కొద్ది నిమిషములలోనే తొలగిపోవును). ఈ సాధారణ నిర్మాణ సూత్రముల సాధన మీరు ఏ భంగిమలో సాధన చేసినా వాటంతట అవి మీలో ఇమిడిపోగలవు. ఎట్లాగయినా సరే సాధన చేయండి. మీరు ఏవిధమయిన భంగిమలోనయినా ఏ రకముగానయినా ఒక విషయమును గురించి సాధన చేసిన మీకు గల ఆరాటము, చింత, వ్యాకులత, వత్తిడి, తొలగి మీరు ప్రశాంతంగా మీకు అనుకూలమైన భంగిమలో మీ శరీరమును ఉంచి మీ ప్రాసెస్‌ను కొనసాగించగలరు. అది మీ డెవలప్‌మెంట్‌ను, మాసినక సంస్కారమును ఇచ్చి మీరు సాధారణమైన వెసులుబాటుతో ఉదయము, రాత్రులు సాధన చేసుకొనగలరు. చీకటి వెలుగుల భ్రమలనుండి తొలగించి అనుభవపూర్వకముగా, అద్భుతముగా, అసాధారణముగా, మీరు రంగులను చూసి ఆ విషయములను మీ మాస్టరుగారికి తెలియజేసి మీరు ఆ నిర్మాణసూత్రములను కొనసాగించి

ముందుకు సాగగలరు. ఇది S.R.row అనే మీడియంకు సమాచారము. ప్రత్యేకమైనది మరియు విచిత్రమైనది నూతనమైనది అయి ఇంద్రియగ్రాహ్యాము కాకుండా మీ అంతట మీరు నిర్ణయించుకున్న క్రమవిధాములో మీరు పరిష్కరించులాగున కడగంటిచూపుగా (glanu) కలిగిన దృశ్యము, ప్రకాశవంతమైనదిగాకుండా మకిలిగా ఉండి, ఒక అద్భుతముగా ఉండి ఒకవిధముగా మంచిగా పెద్ద దృశ్యముగా, తదేక దృష్టికి వివరించగలిగిన చీకటి వెలుగుల మధ్య ఏర్పడిన దృశ్యములను చూడగలరు. మరుసటి రోజు నా నుండి వచ్చు ఫలితములద్వారా మీరు అభివృద్ధి చెందుటకు మీకు అదే విషయము వివరణ వెతుకులాటకు మరల అదే అద్భుతము దృశ్యమానమగును.

ఒక సిస్టమ్‌లో spring wheels వాటిద్వారా rods క్రమవిధానములో ప్రశాంతంగా పనిచేయుట, ఆవిధముగానే పని చేయవలయునన్న తగిన సమయములో వాటికి అవసరమైనంత వరకు ఆయిల్ రుద్ది శుభ్రపరచి పనిచేయించవచ్చును. అదేవిధముగా మానవసిస్టమ్‌ను అనుమానము లేకుండా సాధారణ స్థితికి తేవలయునన్న అవసరమైన వాటిని ఆయిల్‌తో మసాజ్ చేసి సాధారణ స్థితికి తేవచ్చును. అదేవిధముగా నిర్మాణ సూత్రములను సాధనచేసి సిస్టమ్‌ను సాధారణ స్థితికి తేవచ్చును (ఈ సృష్టి నిర్మాణ సూత్రములను ఏర్పరచిన అధికారి వాటిని ఇప్పుడు సవరించి ఇచ్చి one ద్వారా ఆ నిర్మాణ సూత్రములు ఆయన నియమమునను సరించి ఆవిధముగా పనిచేయుటవలన అవి ఏర్పాటు చేసిన దృశ్యములను సాధనా సమయములో ఇముడ్చుకొనుట, చేర్చుకొనుట వలన) will (భావనాశక్తి) సామర్థ్యముతో సిస్టమ్‌లో విలువైన పోషకములను ఏర్పరచి అన్యదేశీయ పదార్థమును (స్వకీయము కాని వాటిని) బయటకు నెట్టవేసి మీ భావనాశక్తిని అదే సూత్రముల ద్వారా కొనసాగునట్లు చేయవచ్చును. ఆ will అనేది మరి ఏ ఇతర పోషకములపై ఆధారపడదు.

అదేవిధముగా తన సిస్టమ్‌నకు ఇతర పోషకముల అవసరము లేకుండా చేయగలదు. కానీ ఒక సిస్టమ్‌ను సాధారణ శక్తి స్థాయికి తీసుకురావలయుననిన మనస్సును బుద్ధిపూర్వకముగా సున్నిత నిర్మాణ సూత్రముల అనుసంధానము



చేసి వాటి గురించి ఆలోచించునట్లు చేసి దృష్టి నాడిని కేంద్రీకరించి నిలబెట్టిన అక్కడకు పోషకధాతువులు ప్రవాహముగావచ్చి ఆవిరి అయి (gas) ఆ గ్యాస్ సిస్టమ్‌ను పరిష్కరించినట్లు చేసి (ఉడికించి) శక్తిని ఉద్భవించునట్లు చేసి అవసరమైన ఫలితములను ఇచ్చి సిస్టమ్‌ను సాధారణస్థితికి తెచ్చును. ఆవిధముగా సిస్టమ్‌కు ఎలాంటి పోషక విలువలు అవసరము లేకుండాచేసిgas, matter, etherల సమైక్య స్థితితో కూడిన ఆనందస్థితికి వచ్చును. ఈ gas గల అతి సున్నిత ద్రవ్యరాశి చల్లని కాంతితో కలిసి ఆ మిశ్రమము ఒక విధముగా airను చల్లబరచును. ఆ చల్లని airను సాధారణ స్థితికి తెచ్చుటకు స్వార్థచింతన లేని తృప్తిని, స్వాతంత్ర్యమును, దాతృత్వ హృదయము ఆనందమును, మత్తులోనున్నవారిని త్రోసిపుచ్చి వారిని జ్ఞానవంతులను చేసి విషయ గ్రాహ్యలుగా చేసి చక్కబరచి సంతోషభావములతో "వన్" యొక్క అంతర్భాగములలో ఆనందస్థితిలో ఉంచవచ్చును. కాబట్టి నూతన భావ కేంద్రీకరణ ద్వారా మీ బ్రైన్‌లోని ఖాళీ స్థలమునుశక్తి సామర్థ్యములతో మీ అవసరము మేర పనిచేయుటకు నూతన ఖాళీ స్థలములను అనేక భావములతో నింపుట జరుగును. వాటి ఫలితములను ఉద్భవ స్థితికి చీల్చిన మీదట (అనగా gas matter ether స్థితికి చీల్చిన మీదట) ఆ ప్లేస్‌లు మరల ఖాళీ అయి యదార్థస్థితి వచ్చును.

pupil S.S M
for master S.S

# శ్రీ  బొగ్గావరపుకొండాచార్యలు
## బళ్ళారి



శ్రీ బొగ్గవరపు కొండాచార్య గారు బళ్ళారిలోని మాస్టర్ సి.వి.వి. యోగా సెంటర్ స్థాపకులు. వారు 85 సంవత్సరముల వయస్సులో ఉండగ తీవ్ర అనారోగ్యంకు గురి అయి డిసెంబర్ 4, 2014 మద్యాహ్నం 3-30 గంటలకు తను స్థాపించిన, నిర్మించిన ఆశ్రమములో అందరిని బాధపట్టి తిరిగిరాని లోకాలకు వెళ్ళారు అని తెలియజేయుటకు విచారించుచున్నాము.

వారి పార్థివ దేహాన్ని శిష్య బృందం ఆశ్రమ ఆవరణలోనె స్థాపనం చేసారు. వారు మన మధ్య లేకన్నా ఆధ్యాత్మిక కార్యక్రమములు, అన్నదానం ఆశ్రమంలో కొనసాగుతూనే ఉన్నాయి.

శ్రీకొండాచార్య కు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారికి శరీర సంబంధ కుటుంబము చిన్నదైనను, వారికి ఆధ్యాత్మిక కుటుంబము వేల సంఖ్యలో ఉన్నది.



శ్రీబొగ్గవరపు కొండాచార్య సొంత ఊరు ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా, కాంచెరువు. వారి జననం 1929 జనవరి 31. వీరు వీరశేఖర శాస్త్రి - సుబ్బలక్ష్మి లకు జన్మించారు. వారు వ్యాపార రీత్యా బళ్ళారిలో స్థిరబడ్డారు.

కొండాచార్య గారు మంచి చిత్రకారులు. వారు సృష్టికర్త అయిన బ్రహ్మ, లోకపావని అయిన అమ్మవారి చిత్రాలను కొద్ది క్షణాలలోనే అవలీలగా గీయగలరు. దేశ విదేశాలలో ఆయన చేతినుండి జాలువారిన దేవతల రేఖాచిత్రాలు ఎన్నోప్రదర్శనలలో అవార్డులు గెలుపొందాయి. 1996లో ఆయన గీసిన చిత్రాలకు అప్పటి రాష్ట్రప్రభుత్వం ద్వారా లలితకళాఅకాడమీ ప్రశస్తి అభించింది.

భీష్మాచార్యులు చెప్పినట్లుగా జన్మించిన ప్రతి మనిషి తనకు గుర్తుగా ఏదో ఒకటి భూమి మీద వదలి వెళ్ళాలని పెద్దలు చెబుతారు. దాన్ని కొండాచార్యగారు అక్షరాల పాటించారు. బళ్ళారిలో సంగనకల్లు రోడ్డులో రాజయోగాశ్రమం స్థాపించారు. అందులో 40 ఏళ్ళుగా ధ్యానం చేస్తూ ఆధ్యాత్మికతను పెంచారు. తన యోగ సాధనను వేలమందికి పంచారు. అది ఇంతింతై అన్నట్లుగా ఏళ్ళ క్రిందట వేసిన ఆధ్యాత్మికథ అనే మొక్క మహావృక్షమై ఎందరికో నీడనిస్తున్నది. ఆయన వద్ద శిష్యరికం చేసిన అనేక మంది దేశ విదేశాల్లో ఉన్నారు. బళ్ళారిలో ఎప్పుడైతే యోగ సాధన మొదలు పెట్టారో అప్పటినుండి ఆయనను అనుసరించేయ శిష్యులు పెరిగారు. ఆయనచెప్పే ప్రతిమాట వేదంలా భావించే శిష్యులు వేల సంఖ్యలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఎంతోమంది రోగ పీడితులకు పైసా ఖర్చులేకుండా ధ్యానంతోనే చేసి ప్రాణం పోసి చికిత్స చేసారు.

ఇంతటి గొప్ప ఆధ్యాత్మిక సాధన వెనుక వారి సతీమణి లక్ష్మీదేవి ఉందని ఆమె సహకారం లేకపోతే తానీస్థాయికి వచ్చేవాడిని కానని వారు చెబుతూ ఉంటారు.

ఎన్నో హృదయాలలో చెరగని ముద్రవేసుకొని పదిలమయిన స్థానం సంపాదించుకున్న గురువరేణ్యులు కొండాచార్యగారు.

వారి జ్ఞాపకాలతో

వారి శిష్యబృదం

బళ్ళారి

# శ్రద్ధాంజలి

మాస్టర్ యం.బి.యస్. గారి రెండవ కుమార్తె శ్రీమతి కె. నాగపద్మావతి గారు 27-11-2014 న కొన్ని రోజులుగా అశ్వస్థతగా ఉండి శరీరము చాలించిరి అని తెలియజేయుటకు చింతించుచున్నాము. ఆమె వయస్సు 68 సంవత్సరములు. ఆమె ఒక ఉన్నత సాధకురాలు. యం.బి.యస్ గారి కుటుంబము మొత్తము వారి వద్దనే ఇనీసియేషన్ పొందినారు. వారి కుటుంబములోని అందరూ శ్రద్ధగా యోగము చేసుకున్నవారే.

ఈమెకు 1972 ఆగష్టు 3వ తారీఖున శ్రీకె.చలపతిరావు, (చీరాల) వారితో వివాహమయింది. ఆమెకు ఒక కుమార్తె.

పద్మావతి గారు, ఆమె భర్త శ్రీచలపతిరావుగారు వారి కుమార్తె గీత, ఆమె భర్త చక్రవర్తిగారు నలుగురు కలిసి పిడుగురాళ్ళలో జరుగు ప్రతి కాన్ఫరెన్స్‌కు తప్పనిసరిగ వస్తున్నారు. చలపతిరావుగారు, భారతిగారు కలిసి ఆశ్రమమునకు వచ్చే సాధకులకు అవసర ఏర్పాట్లను చూస్తున్నారు.

శ్రీమతి పద్మావతిగారు చిన్నతనమునుండి వారి అమ్మగారి సూచనలప్రకారము ఆమె అన్నగారయిన నాగాంజనేయులుగారిచే యోగ కోర్సులను చెప్పించుకొని యోగము చేసుకొనెడిది.

పద్మావతిగారు అచంచల విశ్వాసముతో స్థిరచిత్తముతో యోగ సాధన చేసుకొను సాధకురాలు.

ఆమెకు యోగవిషయములు మాట్లాడుట అనిన, యోగ సాధకులు అనిన చాల ఇష్టము. సొంత కుటింబీకులను ప్రేమించినదానికన్న ఆమె సాధకులను ఎక్కువగా ప్రేమించెడిది. యంబియస్.గారి వద్ద చేరిన సాధకులనందరిని వారి పేరుప్రక్కన బాబా అని చేర్చి పిలిచెడిది. (ఆమె వారి గురించి చెప్పునప్పుడు శ్రీశైలంబాబా, నరసింహం బాబా అనే చెప్పేది.



దానినిబట్టి ఆమెకు సాధకుల మీద గల గౌరవము అర్ధమవుతుంది.) ఆమె ఇప్పటికీ అప్పటి సాధకులను గుర్తు తెచ్చుకుంటూ వారి గురించి చెబుతూ ఉంటుంది.

ఆమెకు చాల మంచి అనుభవములు వచ్చేవి. ఆమెతో నాకు చిన్నతనమునుండి పరిచయము ఉన్నందున నాతో చాల చనువుగా మాట్లాడేది. కాన్ఫరెన్స్‌కు వచ్చిన ప్రతిసారి ఎన్నో యోగ విషయములను చెప్పేది. చాల సూచనలను ఇచ్చేది.

ఆమె చెప్పే అనుభవములు పరిశీలిస్తే ఒక సాధకుడు ఉన్నతిని పొందేటప్పుడు ఈ విధంగా ఉంటుంది కాబోలు అని అనిపిస్తుంది.

ఆమెకు ఎక్కువగా గోపాల కృష్ణుడు కనబడుతుండేవాడు అన చెబుతుండెడిది. చాల సార్లు యం.యన్.గారు కనబడేవారట.

యం.బి.యస్.గారి సంతానములో దాదాపుగా అందరూ శ్వాశకోశ బాధతోనే ఎక్కువ కాలము బాధపడేవారు. పద్మావతిగారు చివరిరోజులలో ఆమె సహోదరులకంటే ఎక్కువగా బాధపడినట్లుగా చలపతిరావుగారు ఫీలయ్యారు.

ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారు ఎప్పటిమాదిరిగనే పిడుగురాళ్ళ వచ్చి ప్రతి కాన్ఫరెన్స్‌కు సహాయ సహకారములను అందిస్తూ ఉండాలని కోరుకుంటున్నాము.

పిడుగురాళ్ళ యోగ సాధక మిత్రులు.

కుంభకోణం లోని మన యోగా స్కూలుకు వెళ్ళే యోగ సాధకులకు కుంభకోణంలోను మరి ఆ చుట్టుప్రక్కల చూడ దలచుకున్న వారికి అవసరమైన వాహన ఏర్పాట్లు చేయుటకు "శ్రీ సి.వి.వి. ట్రావెల్స్" అను దానిని స్థాపించారు. మన కుంభకోణం యోగా స్కూల్ లో ఉండే శ్రీమహేష్ గారు ఈ ట్రావెల్స్ వ్యవహారములు చూచెదరు. అలాంటి వసతులు కావలసిన వారు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

1. శ్రీ వి. మహేష్ : సెల్.నెం.09543367276
09171198470
2. శ్రీ యం.సాయిచంద్ సెల్.నెం. 09994583491
09171118968



# ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు. సూర్యోదయం సమయములో ఉన్న తిథిని ఆరోజు తిథిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిథి, వార, నక్షత్ర, రాశులకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | | |
|---|---|---|---|
| మొదటి పౌర్ణమి అమావాస్య కోర్సులు | చైత్రం | శ్రావణం | మార్గశిరం |
| రెండవ పౌర్ణమి అమావాస్య కోర్సులు | వైశాఖం | భాద్రపదం | పుష్యం |
| మూడవ పౌర్ణమి అమావాస్య కోర్సులు | జ్యేష్టం | ఆశ్వయుజం | మాఘం |
| నాల్గవ పౌర్ణమి అమావాస్య కోర్సులు | ఆషాఢం | కార్తీకం | ఫాల్గుణం |

02-01-2015 గురువారం అరుంధతి రెగ్యులేషన్స్
05-01-2015 సోమవారం పౌర్ణమి - 2వ-ఫుల్ మూన్ కోర్స్
20-01-2015 మంగళవారం అమావాస్య - 2వ-న్యూ మూన్ కోర్స్
22-01-2015 గురువారం ధనిష్ట నక్షత్రం
29-01-2015 గురువారం అరుంధతి రెగ్యులేషన్స్
03-02-2015 మంగళవారం పౌర్ణమి - 3వ-ఫుల్ మూన్ కోర్స్
19-02-2015 గురువారం అమావాస్య - 3వ-న్యూ మూన్ కోర్స్
ధనిష్ట నక్షత్రం
25-02-2015 బుధవారం అరుంధతి రెగ్యులేషన్స్
05-03-2015 గురువారం పౌర్ణమి - 4వ-ఫుల్ మూన్ కోర్స్
18-03-2015 బుధవారం ధనిష్ట నక్షత్రం
20-03-2015 శుక్రవారం అమావాస్య - 4వ-న్యూ మూన్ కోర్స్
20-3-15 సూర్యగ్రహణం- బిగిన్-13-11; మిడిల్-15-15; ఎండ్ - 17-20
21-03-2015 శనివారం ఈక్వినాక్స్ డే కాన్ఫరెన్స్
25-03-2015 బుధవారం అరుంధతి రెగ్యులేషన్స్